సూర్య www.suryaa.com
18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 209
గురువారం | 22 మే 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ దశమి రా.8.43, పూర్వాభాద్ర మ.1.48 వర్జ్యం రా.10.52 నుంచి 12.23 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.51 నుంచి 10.41 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్‌లో భీకర ఎదురుకాల్పులు
- మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు (బసవరాజు) మృతి
- మొత్తం 28 మంది మావోయిస్టులు హతం!
- కేశవరావుపై రూ.1.5 కోట్ల రివార్డు
- నక్సలిజం నిర్మూలనలో మైలురాయి : కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- 2026 మార్చి కల్లా నక్సలిజం నిర్మూలన లక్ష్యం : కేంద్రం

*ఛత్తీస్గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నారాయణపుర్ జిల్లాలోని అబూజ్ మడ్‌లో భద్రతా దళాలతో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మృాఎతి చెందారు. పలువురు మావోయిస్టులకు గాయాలైనట్లు తెలుస్తోంది. పోలీసుల ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత, నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించినట్లు ప్రచారం జరుగుతోంది.*





6లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



- 410 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 129 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- 2 శాతానికి పైగా పెరిగిన బజాజ్ ఫిన్ సర్వ్ షేరు విలువ

వివరాలు-5లో

## నేడు అమృత్ స్టేషన్లు
# జాతికి అంకితం

- వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా 103 స్టేషన్లను ఆరంభించనున్న ప్రధాని మోడీ
- ప్రాంతీయ నిర్మాణ శైలులతో పాటు ప్రయాణీకులకు అత్యాధునిక సౌకర్యాలు
- మొత్తం రూ.1,100 కోట్లకు పైగా ఖర్చు చేసిన కేంద్ర ప్రభుత్వం
- దేశవ్యాప్తంగా 1,300కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకరించేలా విస్తృత ప్రయత్నం

*ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు రాజస్థాన్‌లోని బికనీర్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కొత్తగా అభివృద్ధి చేసిన 103 అమృత్ స్టేషన్లను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభిస్తారు.*



6లో

## మేం ఉగ్రవాదానికి చికిత్స చేస్తున్నాం

- ఆపరేషన్ సిందూర్‌లో భారత దళాలు సర్జన్స్‌లా వ్యవహరించారు
- కేఎన్ మెమోరియల్ హాస్పిటల్ 25వ వార్షికోత్సవంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

*ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సాయుధ దళాలు నైపుణ్యం కలిగిన సర్జన్లలా కచ్చితత్వంతో పనిచేశాయని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. సరిహద్దు వెంబడి ఉగ్రవాద మూలాలను కచ్చితత్వం, క్రమశిక్షణతో లక్ష్యంగా చేసుకున్నాయని చెప్పారు.*



6లో

## వక్ఫ్ ఇస్లామిక్ భావన మాత్రమే



6లో

- వక్ఫ్ బిల్లుపై సుప్రీంలో కేంద్రం అఫిడవిట్
- విచారణలో సందర్భంగా కేంద్ర సంచలన వ్యాఖ్యలు
- కొందరు బిల్లు నిర్దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## చల్లంగ చూడమ్మా గంగమ్మ తలి



2లో

కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగ జాతరలో పాల్గొని, పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

*చిత్తూరు జిల్లా కుప్పంలో బుధవారం పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో కుటుంబసమేతంగా పాల్గొన్నారు. సతీమణి భువనేశ్వరితో కలిసి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆలయం పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.*

## ప్రతి ఎస్సీ కుటుంబానికి ప్రభుత్వం నుంచి లబ్ది



2లో

- ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల్ని 100 శాతం ఎస్సీలకే వినియోగించాలి
- నోడల్ ఏజెన్సీ అనుమతి లేకుండా ఎలాంటి పనులు చేపట్టొద్దు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ఎస్సీ సబ్ ప్లాన్ యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో మంత్రి సమీక్ష

## కార్యకర్తల బాధ్యత నాది,
# అండగా ఉంటా

- వైసీపీ హయాంలో హత్యకు గురైన రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి
- ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని మంత్రి లోకేష్ నిర్ణయం



2లో

## యుద్ధభూమిలో పుతిన్
# పర్యటన



- ఇటీవల మాస్కో దళాలు స్వాధీనం చేసుకొన్న కస్క్ ప్రాంతం
- అణుకేంద్రాన్ని ఆయన సందర్శించినట్లు సమాచారం

వివరాలు-6లో

## అంతే ఇంతే!




## నాణ్యమైన వరి పంటలను
# ప్రోత్సహించాలి

- ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ ప్రకృతి సేద్యాన్ని, పంట మళ్లింపును ప్రోత్సహించాలి
- వ్యవసాయ అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధి రేటును సాధించే విధంగా చర్యలు
- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

*రాష్ట్రంలో నాణ్యమైన వరి సాగుతో పాటు ఉద్యానవన పంటల సాగను ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధకం మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. కొన్ని సాంప్రదాయ పంటల సాగు మాత్రమే కాకుండా పలు ఉద్యాన, వాణిజ్య పంటల సాగుపై కూడా రైతుల దృాఎష్టి మళ్లేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు.*



2లో

## స్కీమ్‌ల పేరుతో
# స్కామ్‌లు



- జగన్ ప్రభుత్వంలో చోటుచేసుకున్న అక్రమాలు
- రెవిన్యూ శాఖలో భారీ అవినీతి
- అనగాని సత్య ప్రసాద్

వివరాలు-2లో

## కుంకీ ఏనుగుల
# బాధ్యత నాదే

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- పవన్ కళ్యాణ్‌కి లాంఛనంగా కుంకీ ఏనుగులు అందజేసిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, అటవీ మంత్రి ఈశ్వర్ ఖండ్రే

*ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కర్ణాటక నాలుగు కుంకీ ఏనుగులను అందజేసింది. మొత్తం ఆరు కుంకీ ఏనుగులు ఇవ్వవలసి ఉండగా, రెండు ఏనుగులను వాటి ఆరోగ్య కారణాలు, శిక్షణ పూర్తి కాకపోవడం వంటి కారణాల వల్ల మరో దఫా అందజేయనున్నట్టు కర్ణాటక ప్రభుత్వం తెలియ చేసింది.*



2లో

సూర్య
విజయవాడ
గురువారం
22 మే 2025





కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగ జాతరలో పాల్గొని, పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

## చల్లంగ చూడమ్మా గంగమ్మ తల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు

కుప్పం, మే 21 : చిత్తూరు జిల్లా కుప్పంలో బుధవారం పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో కుటుంబసమేతంగా పాల్గొన్నారు. సతీమణి భువనేశ్వరితో కలిసి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆలయం పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జాతర కు వచ్చిన ముఖ్యమంత్రి దంపతులు టీటీడీ తరవున గంగమ్మకు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఏడాదికి ఒకసారి మాత్రమే లభించే గంగమ్మ విశ్వరూప దర్శనాన్ని చేసుకుని, రాష్ట్రాన్ని గంగమ్మ చల్లంగా చూడాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యంగా కుప్పం ప్రాంతంలో ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధిపనులు అన్నీ సకాలంలో పూర్తి అయ్యేలా, ప్రజలకు అభివృద్ధి ఫలాలు లభించేలా కరుణించాలని ప్రార్థించినట్లు సిఎం తెలిపారు. సీఎం చంద్రబాబుతో పాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు, పలువురు నాయకులు జాతరలో పాల్గొన్నారు. గంగమ్మ దర్శనానికి ముందుగా కుప్పం పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబుకు జిల్లా అధికారులు, స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గంగమ్మ దర్శనం అనంతరం బెంగుళూరు మీదుగా సీఎం చంద్రబాబు అమరావతికి తిరుగు ప్రయాణమయ్యారు.

# నేడు హస్తినకు సిఎం చంద్రబాబు





● ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు నాయుడు ● రెండు రోజుల పాటూ అక్కడే మకాం ● పలువురు కేంద్రమంత్రుల్ని కలవనున్న సిఎం ● రాష్ట్రానికి నిధులపైచర్చించే అవకాశం ● నెల రోజుల్లోనే మరోమారు ఢిల్లీ వెళ్లటంపై సర్వత్రా ఆసక్తి

అమరావతిః ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నెల 22 (గురువారం)న హస్తిన చేరుకుంటారు. ఈ నెల 23న ముఖ్యమంత్రి కేంద్ర మంత్రులతో సమావేశమవుతారు. రాష్ట్రంలో పెట్టుబడుల గురించి పారిశ్రామికవేత్తలతో కూడా చర్చిస్తారు. చంద్రబాబు 24న నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో పాల్గొంటారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి సహాయం కోరనున్నారు. నెల గ్యాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు రెండుసార్లు వెళ్లడం ఆసక్తికరంగా మారింది. చంద్రబాబు నాయుడు గురువారం ఢిల్లీ పర్యటనలో ఒకే రోజు ఏడుగురు కేంద్ర మంత్రులతో సమావేశం కానున్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం సహాయం కోరనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం రాత్రికి ఢిల్లీ చేరుకుంటారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు కేంద్ర మంత్రులతో సమావేశాలు జరుగుతాయి. ఏపీకి పెట్టుబడుల అంశంపై అదే రోజు రాత్రి పలువురు పారిశ్రామికవేత్తలతో కూడా సీఎం సమావేశం అవుతారు. 24వ తేదీన నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. ఈ పర్యటనలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను చంద్రబాబు కలుస్తారని తెలుస్తోంది. గోదావరి - బనకచర్ల ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ప్రీ-ఫీజుబిలిటీ రిపోర్టును ఆర్థికమంత్రికి అందజేస్తారు. బనకచర్ల పథకానికి అనుమతి ఇవ్వాలని కోరనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబధించి ఆర్థిక సహాయం కోసం ఇప్పటికే చంద్రబాబు రెండుసార్లు ఆర్థికమంత్రి నిర్మలను కలిశారు. అప్పుడు ఆమె డీపీఆర్ ఇవ్వాలని కోరారు. డీపీఆర్ తయారీకి సమయం పడుతుంది.. అందుకే ప్రీ-ఫీజుబిలిటీ రిపోర్టును (పీఎస్ఆర్) సిద్ధం చేయాలని చంద్రబాబు జలవనరుల శాఖను ఆదేశించారు. జలవనరుల శాఖ ఆ రిపోర్టును చేసింది. చంద్రబాబు కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ, వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలుస్తారు. ఆ తర్వాత కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర శాస్త్ర సాంకేతిక, సిబ్బంది వ్యవహారాల సహాయ మంత్రి జితేంద్రసింగ్‌తో సమావేశమవుతారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశం కానున్నారు. ఆ తర్వాత కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం చంద్రబాబు భేటీ అవుతారని చెబుతున్నారు. మొత్తానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది.

మంత్రి లోకేష్ కూడా ఇటీవల కుటుంబసమేతంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన సంగతి తెలిసిందే. కాగా ఏపీ సీఎం చంద్రబాబు ఆల్ ఆఫ్ సడన్ ఢిల్లీకి వెళ్లడం వెనకున్న వ్యూహమేంటి? అనుకున్న షెడ్యూల్ కంటే ముందుగా హస్తినకు ఎందుకు వెళ్తున్నారు? ప్రధాని మోదీతో పాటు అమిత్ షాను కూడా కలుస్తుండడం దేనికి సంకేతం? ఏపీ సమస్యలతో పాటు లిక్కర్ స్కాంపై ఏమైనా ఢిల్లీ లెవల్లో డిస్కస్ జరిగే అవకాశం ఉందా? లిక్కర్ స్కాం విచారణ స్పీడప్ అందుకోవడంతో ఆ కేసు గురించి కేంద్ర పెద్దలతో చంద్రబాబు చర్చిస్తారా అంటూ రకరకాల ఊహాగానాలు విన్పిస్తున్నాయి. ఏపీకి సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన పథకాలు, నిధులపై కేంద్ర మంత్రులతో చర్చించబోతున్నారని కూటమివర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా..కొన్ని కీలకాంశాలపై చంద్రబాబు ఢిల్లీ పెద్దలతో చర్చలు జరపబోతున్నారంటూ విన్పిస్తున్న వార్తలు ఇప్పుడు ఏపీ రాజకీయవర్గాల్లో హాట్ టాపిగ్గా మారాయి.

# నాణ్యమైన వరి, ఉద్యాన వన పంటల సాగును ప్రోత్సహించాలి

● ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ ప్రకృతి సేద్యాన్ని, పంట మళ్లింపును ప్రోత్సహించాలి ● వ్యవసాయ అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధి రేటును సాదించే విధంగా చర్యలు ● నూతన సాంకేతికను, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు పెద్ద ఎత్తున వినియోగించాలి ● రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో నాణ్యమైన వరి సాగుతో పాటు ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధకం మరియు మత్స్య శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. కొన్ని సాంప్రదాయ పంటల సాగు మాత్రమే కాకుండా పలు ఉద్యాన, వాణిజ్య పంటల సాగుపై కూడా రైతుల దృష్టి మళ్లేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో సాగు వ్యయాన్ని తగ్గించుకునేందుకు, నాణ్యమైన అదిక దిగుబడులను సాదించేందుకు మరియు మార్కెటింగ్ సౌకర్యాలను విస్తృత పర్చేందుకు నూతన సాంకేతికను, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సును పెద్ద ఎత్తున వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. రైతులు ఖరీఫ్ సంసిద్ధతపై వ్యవసాయ అనుబంధ శాఖల ఉన్నత స్థాయి అధికారులతో పాటు అన్ని జిల్లాల అధికారులతో రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధి రేటును సాదించాలనే లక్ష్యంతో అధికారులు అంతా సమైక్యంగా కృషి చేయాలన్ని ఆదేశించారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్, వాల్యూమ్ అండ్ మార్కెటింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఖరీఫ్ పంట సాగు విషయంలో రైతులు ఎటు వంటి ఇబ్బందులు, సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ మాత్రం అవకాశం లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఖరీఫ్ సాగుకు అవసరైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు సకాలంలో రైతులకు అందే విధంగా చూడాలన్నారు. బహిరంగ మార్కెట్ లో ఎటు వంటి నకిలీ విత్తనాలు, ఎరువుల సమస్య లేకుండా అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ ప్రకృతి సేద్యాన్ని, సాంప్రదాయ పంటల సాగును క్రమంగా తగ్గిస్తూ ఉద్యానవన పంటల సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాన్నారు. ప్రకృతి సేద్యం అమల్లో ఉన్న ప్రాంతాల్లో శత శాతం అమల్లోకి తేవాలని, క్రమేణా మిగిలిన ప్రాంతాల్లో కూడా ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. భూసార పరీక్షల నివేదికలు రైతులకు సమకాలంలో అందజేయాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకై అందే ధరఖాస్తులను నాలుగైదు రోజుల్లో పరిష్కరించాలని, ఈ పథకం క్రింద 50 శాతం రాయితీ సొమ్మును ముందుగానే అందజేస్తున్నామని, రైతుల వాటా సొమ్ము బ్యాంకు ఋణాలు ద్వారా అందజేసే అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బిందు తుంపర్ల సేద్యాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని, శత శాతం లక్ష్యాలను సాదించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు సకాలంలో అందజేయాలన్నారు. కౌలు రైతులు అందరికీ సి.సి.ఆర్.సి. కార్డులు అందజేయాలను, ప్రతి కౌలు రైతుకు బ్యాంకు ఋణం అందేలా చూడాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వం అండగా ఉంది అనే విషయాన్ని రైతుల్లో పాదుకొల్పేందుకు వ్యవసాయ అనుబంధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ రైతుల్లో మనో ధైర్యాన్ని కల్పించాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో అవినీతికి ఏమాత్రము అవకాశం లేకుండా కంప్యూటరైజేషన్ విధానాన్ని అమల్లోకి తేవడం జరుగుచున్నదన్నారు. ఇందుకై అధికారులు, సిబ్బందికి కుడా తగిన శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖల్లో పనిచేసే ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తామని, ఏ ఒక్కరూ మధ్యవర్తులను ఆశ్రయించి డబ్బులను పోగొట్టుకోవద్దని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ సిఎస్ బి.రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సేవా రంగం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎంతో సమయం పడుతుందన్న నేపథ్యంలో ప్రాథమిక రంగం అభివృద్ధిపైనే రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకోవడం జరిగిందన్నారు. కాబట్టి వ్యవసాయ అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధి రేటును సాదించాలనే లక్ష్యాన్ని పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది అంతా సమైక్యంగా పనిచేస్తూ ఈ లక్ష్యాన్ని సాధించే విధంగా ముందుకు అడుగులు వేయాలని ఆయన కోరారు. స్థానికంగా ఉన్న పరిస్థితులు, అవకాశాలకు అనుగుణంగా పంటల సాగును, దిగుబడులను పెంచుకునేందుకై నూతన సాంకేతకను, ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్సును పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలని, అందుకు అనుగుణంగా ప్రత్యేక యాప్ లను రూపొందించుకోవాలని ఆయన కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్.వై.ఎస్.ఎస్. ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ మరియు వ్యవసాయ సహకార శాఖ సలహాదారులు టి.విజయ కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎం.సుబ్బారెడ్డి, వ్యవసాయ శాఖ సంచాలకులు ఎస్.డిల్లీరావు, ఉద్యానవన పట్టుపరిశ్రమ శాఖ సంచాలకులు కె.శ్రీనివాసులు, మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఎమ్.విజయసునీత, సహకార శాఖ కమిషనర్ అహ్మద్ బాబు, పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు, మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్ తదితరులతో పాటు అన్ని జిల్లాల వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి నాలుగు కుంకీ ఏనుగులు అప్పగించిన కర్ణాటక



● పవన్ కళ్యాణ్‌కి లాంఛనంగా కుంకీ ఏనుగులు అందజేసిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, అటవీ మంత్రి ఈశ్వర్ ఖండ్రే ● గజ పూజ చేసి ఏనుగులను స్వీకరించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కర్ణాటక నాలుగు కుంకీ ఏనుగులను అందజేసింది. మొత్తం ఆరు కుంకీ ఏనుగులు ఇవ్వవలసి ఉండగా, రెండు ఏనుగులను వాటి ఆరోగ్య కారణాలు, శిక్షణ పూర్తి కాకపోవడం వంటి కారణాల వల్ల మరో దఫా అందజేయనున్నట్టు కర్ణాటక ప్రభుత్వం తెలియ చేసింది. బుధవారం బెంగళూరులోని కర్ణాటక విధాన సౌధ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే కుంకీ ఏనుగులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో అటవీ అధికారులకు అందించారు. కుంకీ ఏనుగుల అప్పగింతకు సంబంధించిన ఒప్పంద పత్రాలను, లైసెన్స్ లు, వాటి సంరక్షణకు సంబంధించిన విధివిధానాల పత్రాలను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పవన్ కళ్యాణ్ కి అందజేశారు. శాస్త్రోక్తంగా గజ పూజ నిర్వహించిన అనంతరం జెండా ఊవుతూ కర్ణాటక ప్రభుత్వాధినేతలు కుంకీలను సాగనంపగా, పూల వర్షం కురిపిస్తూ పవన్ కళ్యాణ్ ఆహ్వానం పలికారు. ఈ నాలుగు ఏనుగులను కర్ణాటక అటవీశాఖ అధికారుల నుంచి ఆంధ్రప్రదేశ్ అటవీ అధికారులు అధికారికంగా స్వీకరించారు. దేవా, కృష్ణ, అభిమన్యు, మహేంద్ర అనే పేర్లు కలిగిన కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్ కి అప్పగించారు. కర్ణాటకకు చెందిన మావటీలు రెండు నెలలపాటు కుంకీ ఏనుగులతో ఉండి ఆంధ్రప్రదేశ్ మావటీలకు వాటి సంరక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని ఏనుగులు ఇవ్వడానికీ సిద్ధమని ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. కర్ణాటక ఇచ్చిన కుంకీ ఏనుగుల ఆరోగ్య సంరక్షణ బాధ్యతను ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఇరు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇరు రాష్ట్రాల అటవీశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తల బాధ్యత నాది, పార్టీ కోసం కష్టపడిన వారికి అండగా ఉంటా

● వైసీపీ హయాంలో హత్యకు గురైన రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి ● బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్ ● ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని మంత్రి లోకేష్ నిర్ణయం



ఉండవల్లిః తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తాను తీసుకుంటానని, ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మంత్రి నారా లోకేష్.. తన నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తల సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఇకపై ఉండవల్లి నివాసంలో కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

**కార్యకర్తే అధినేత హామీని నిలబెట్టుకుంటున్న మంత్రి లోకేష్**

అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమ కోసం పనిచేశారు. దీనిని ఓర్వలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న వెన్నా బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపారు. హత్యకు ఆరు నెలల ముందు కత్తులతో దాడికి యత్నించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రక్షణ కోసం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో కార్యకర్తే అధినేత అనే లక్ష్యంతో పనిచేస్తున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.. వైసీపీ విధ్వంస పాలనను ఎదుర్కొని తీవ్రంగా నష్టపోయిన కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారు.

**హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి**

దివంగత వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, బాలకోటిరెడ్డి సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డిలను కలుసుకున్న మంత్రి లోకేష్.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హత్య పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్యపరిస్థితిపై వాకబు చేశారు. హత్య కేసు నిందితులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారని, కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్ లో ఉండటంతో పాటు తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పెండింగ్ బిల్లులను చెల్లించడంతో పాటు పార్టీ పరంగా ఇంటిని తాకట్టు నుంచి విడిపిస్తానని హామీ ఇచ్చారు. హత్య కేసు నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్యలే మనకు స్ఫూర్తి అని.. ఇంటికి పెద్దకొడుకులా బాధ్యత తీసుకుంటానని వారికి ధైర్యం చెప్పారు.

## రాజీవ్ గాంధీ బలహీన వర్గాలకు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్బంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని పీసీసీ చైర్ పర్సన్ వైఎస్ షర్మిలా అన్నారు. భారతదేశ ఐక్యత కాపాడాలన్న రాజీవ్ గాంధీ సిద్ధాంతమే నేడు అందరికీ ఆదర్శమైందని తెలిపారు. మన దేశ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి పితామహుడుగా, టెలికమ్యూనికేషన్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడిగా రాజీవ్ గాంధీ చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. గ్రామ స్వరాజ్య సాధనకు పునాదులు వేసి, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు , యువతకు 18ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, దేశానికి సాంకేతిక విద్యను పరిచయం చేసి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన నవ భారత నిర్మాత రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. నేడు అన్ని రంగాల్లో మన దేశం అగ్రగామిగా ఉందంటే అది ఆనాటి రాజీవ్ గాంధీ కృషి ఫలితమేనని వివరించారు.

## స్కీమ్‌ల పేరుతో స్కామ్‌లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత జగన్ ప్రభుత్వంలో అప్పులు తెచ్చి వివిధ స్కీమ్‌ల పేరుతో స్కామ్‌లు చేసి వారి జేబులు నింపుకున్నారని ఏపీ రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. రెవెన్యూ శాఖలో భారీగా అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. అటవీ, పేదల భూములను దోచుకున్నారని.. వీరందరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. మరోసారి అక్రమాలకు పాల్పడేందుకు అవకాశం లేకుండా వ్యవస్థలన్నీ ప్రక్షాళన చేస్తున్నామని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వానికి ఆర్థికంగా కష్టాలు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు కూడా సంతోషంగా ఉండేలా కచ్చితంగా చూసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. పార్టీ కార్యకర్తలంతా కష్టకాలంలో పార్టీకి రక్షణకవచంలా నిలిచారని అన్నారు. పార్టీ కార్యకర్తల మనస్సుల్లో ఎప్పుడూ తనకు స్థానం ఉండాలనేది తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. కార్యకర్తలే తన కుటుంబ సభ్యులని.. వారి తర్వాతే తనకు ఎవరైనా అని ఉద్ఘాటించారు. కార్యకర్తలను మించి తనకెవ్వరూ ఆత్మీయులు లేరని చెప్పారు. కూటమిలో ఉన్న పార్టీల్లోని కార్యకర్తలకూ ఏదోక సమయంలో తప్పకుండా అవకాశం వస్తుందని, ప్రతి ఒక్కరినీ బాగా చూసుకునే బాధ్యత తమదని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు. ముందు రేపల్లే ప్రాంత అభివృద్ధి ముఖ్యమని.. ఆ తర్వాత పార్టీ కార్యకర్తల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేపల్లె నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చాలని కోరారు. కుప్పం, మంగళగిరి, పిఠాపురం నియోజకవర్గాల మాదిరిగా తన నియోజకవర్గం గురించి కూడా అందరూ మాట్లాడుకోవాలని ఆకాక్షించారు. కార్యకర్తల కోసం టీడీపీ పని చేస్తుందని అన్నారు. పల్నాడులో వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చామని గుర్తుచేశారు. మన గ్రామాన్ని, మన నియోజకవర్గాన్ని అద్భుతమైన అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ కలసి పనిచేద్దామని మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు.

## ప్రతి ఎస్సీ కుటుంబానికి లబ్ధి



అమరావతి, మే 21 : రాష్ట్రంలోని ప్రతి ఎస్సీ కుటుంబానికి ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల్ని 100 శాతం ఎస్సిలకే వినియోగించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు అమరావతి వెలగపూడి సచివాలయంలోని 5 వ బ్లాక్ సమావేశ మందిరంలో ఎస్సి సబ్ ప్లాన్ 2025 - 2026 యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎస్సీల విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి తదితర అంశాలపై సమీక్షించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఎన్టీఆర్ విద్యోన్నతి, ఎస్సి యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ, స్వయం ఉపాధి, ఎస్సి కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం. ఏ.వై ఆవాస్ యోజన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ....నోడల్ ఏజెన్సీ అనుమతి లేకుండా ఎలాంటి పనులు చేపట్టొద్దని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి ఎస్సీ కుటుంబం ప్రభుత్వం నుంచి లబ్ధి పొందాలని, సబ్ ప్లాన్ నిధుల్ని 100 శాతం ఎస్సిలకే వినియోగించాలన్నారు. ఎస్సీల ఆర్థిక, సామాజిక రాజకీయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఎస్సీ కుటుంబానికి ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరాలని ఎస్సి సబ్ ప్లాన్ నిధుల్ని 100%వినియోగించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. బుధవారం అమరావతిలో జరిగిన సమావేశంలో ఎస్సీల విద్య వైద్యం ఆరోగ్యం ఉపాధి తదితర అంశాలపై సమీక్షించారు. మంత్రి స్వామి అధికారులతో మాట్లాడుతూ నోడల్ ఏజెన్సీ అనుమతి లేకుండా ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించారు.

## అదిరిపోయే రీతిలో బీచ్ ఫెస్టివల్స్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వచ్చే జూన్ నెల 5వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జరగనున్న మసుల ఫెస్ట్ లో భాగంగా జల క్రీడలను, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలను అధికారులతో సమన్వయం చేసుకొని సమర్థవంతంగా నిర్వహిస్తామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం మచిలీపట్నం మంగినపూడి బీచ్ ను శాప్ చైర్మన్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. అక్కడ జరుగుతున్న స్వాగత తోరణం ఏర్పాట్లను రేఖా చిత్రపటం ద్వారా ఏ ఏ కార్యక్రమాలు ఎక్కడ నిర్వహిస్తున్నారు తదితర వివరాలను శాప్ చైర్మన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సముద్రతీరం వెంబడి పర్యటించి జల క్రీడలు నిర్వహించే ప్రదేశం పరిశీలించి, క్రీడలు జరిగే సమయంలో దాదాపు 8,000 మంది దాకా ప్రజలు వీక్షించేందుకు వీలుగా తగిన గ్యాలరీలు, విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టం, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ వలయాలు మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని చైర్మన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో మచిలీపట్నం అన్నింటికి ప్రధాన కేంద్రంగా ఉంటూ దేదీప్యమానంగా వెలుగొందిందన్నారు. దురదృష్టవశాత్తు వెనుకబడుతూ వచ్చిందన్నారు. 2014-19 లో పూర్వవైభవాన్ని తీసుకొని రావడానికి అప్పటి రాష్ట్ర క్రీడలు యువజన శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మరలా నేడు మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టాక పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను వచ్చే జూన్ నెల 5 వ తేదీన పెద్ద ఎత్తున ప్రారంభించేందుకు మంత్రి వర్యులు సన్నాహాలు చేస్తున్నారన్నారు. తద్వారా మచిలీపట్నంను మంచి పర్యాటక సాంస్కృతిక ఆధ్యాత్మిక క్రీడా పరంగా అన్ని విధాల అభివృద్ధి చేయాలని మంత్రి ఆలోచిస్తున్నారన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా కెనోయింగ్, కయా కింగ్ వంటి జల క్రీడలు, బీచ్ కబడ్డీ, వాలీబాల్ వంటి పోటీలు నిర్వహించాలని మంత్రివర్యులు సూచించారన్నారు. వారి సూచన మేరకు బీచ్‌ను సందర్శించామని, ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించామని దేశంలోనే ఉత్తమమైన బీచ్ ఉత్సవాలుగా నిర్వహించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.




## వ్యవసాయ,అనుబంధ రంగములలో వృద్ధి సాధించాలి : మంత్రి అచ్చే న్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : బుధవారం వెలగపూడి సచివాలయం నుండి వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెం నాయుడు గారు ,వివిధ వ్యవసాయ శాఖ అధిపతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మండల స్థాయి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులైన వ్యవసాయ ,ఉద్యాన ,పట్టు ,పశుసంవర్ధక ,సహకార అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ మంత్రి తో పాటు రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి , ఏపీ సీడ్స్ చైర్మన్ సుబ్బా రెడ్డి పాల్గొన్నారు .అధికారులైన ప్రత్యేక కార్యదర్శి వ్యవసాయం సహకార బుడితి రాజశేఖర్ ,రైతు సాధికార సంస్థ విజయకుమార్ ,వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు,సహకార కమిషనర్ బాబు ఏ,ఉద్యాన సంచాలకులు శ్రీనివాసులు ,మార్కెటింగ్ కమిషనర్ విజయసునీత ,మత్స్య శాఖ సంచాలకులు నాయక్ మరియు అప్కాబ్ ఎండీ సచివాలయం నుండి పాల్గొన్నారు. బుడితి రాజశేఖర్ ఐఏఎస్ ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ,దేశములోని మిగిలిన రాష్ట్రములతో పోల్చుకుంటే సేవా రంగమునుండి వృద్ధి రేటు మన రాష్ట్రానికి చాలా తక్కువని తెలుపుతూ ,మన రాష్ట్రానికి కేవలం వ్యవసాయ రంగంలో స్థూల విలువ,వృద్ధి రేటు సాధించడం ద్వారా మాత్రమే మన రాష్ట్రానికి నిధులు సమకూర్చుకునే అవకాశముందని తెలిపారు .ఈ విషయములో క్షేత్రస్థాయి అధికారులకు పూర్తి స్థాయిఅవగాహన కల్పించాలని కోరారు. డిల్లీ రావు ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ప్రస్తుతం నల్ల బర్లీ పొగాకు కొనుగోలు లో మార్కెట్ ధర లోని ఇబ్బందులను దృష్టి లో పెట్టుకుని ,వచ్చే సీజన్ నుండి పొగాకు బోర్డు నల్ల బర్లీ పొగాకు విస్తీర్ణంను తగ్గిస్తున్న మూలముగా పొగాకు కొనుగోలు దారులు,కంపెనీలు ఈ విషయాన్ని గమనించి ,ఇప్పటినుండే రైతుల వద్ద అందుబాటులో ఉన్న నల్ల బర్లీ పొగాకు సరుకును కొనుగోలు చేసుకోవలసి నదిగా తెలియచేశారు .నల్ల బర్లీ కి ప్రత్యామ్నాయం గా స్థానికంగా లాభసాటిగా ఉండే పంటలను ఎన్నుకుని సాగు చేయాలని కోరారు.భూసార పరీక్ష పత్రాలను ముద్రించి ,వాటిని రైతులకు అందచేస్తూ , ఫలితాల ప్రకారం సిఫారసు చేసిన ఎరువులను వాడే దిశగా క్షేత్ర సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని తెలియచేయాల న్నారు .వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని 50 శాతం రాయితీపై పూర్తి పారదర్శకంగా అందచేస్తున్నామని తెలుపుతూ 24- 25 సంవత్సరానికి 25000 పైబడి వ్యవసాయ పనిముట్లను అందించడం జరిగిందని ,25- 26 సంవత్సరపు మార్గ దర్శకాలు కూడా త్వరలో విడుదల చేస్తామని తెలిపారు .

# కోటి మంది సభ్యత్వాలు ఉన్న ఏకైక
# ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం

● ఎన్ని ఇబ్బందులొచ్చినా కార్యకర్తలను కాపాడుకుంటాం ● జిల్లాలో టీడీపీ కుటుంబాలను తరిమికొట్టారు ● పల్నాడులో తోట చంద్రయ్యను అతి దారుణంగా చంపారు ● చంద్రయ్య కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో అండగా నిలుస్తున్నాం ● టీడీపీకి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



నరసరావుపేట: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా నరసరావు పేటలో బుధవారం జరిగిన జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి భావోద్వేగంగా మాట్లాడారు. టీడీపీ తన 43 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని నిలబడిందని గుర్తు చేశారు. తోట చంద్రయ్యను వైసీపీ రౌడీ మూకలు దారుణంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం ప్రాణాలర్పించిన చంద్రయ్య కుటుంబాన్ని ప్రభుత్వ ఉద్యోగంతో ఆదుకున్నామని మంత్రి తెలిపారు. పల్నాడు ప్రాంతంలోని వేలాది టీడీపీ కుటుంబాలను నాటి వైసీపీ రౌడీలు గ్రామాల నుంచి తరిమి కొట్టారని గుర్తు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పల్నాడులోని వైసీపీ బాధిత కుటుంబాలను మరలా స్వగ్రామాలకు తీసుకొచ్చి, వారికి ఆర్థిక సహాయం చేశామని వివరించారు. కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. 1983లో పార్టీ పెట్టిన తరువాత కేవలం 9 నెలల కాలంలోనే అధికారం చేపట్టి, రికార్డు సృష్టించిన ఘనత తెలుగుదేశం పార్టీకి చెందుతుందని చెప్పారు. అదే విధంగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 2024లో కూటమి ప్రభుత్వం అంతే మెజారిటీతో అధికారం చేపట్టిందన్నారు. రెండు రూపాయిలకు కిలో బియ్యం, మహిళలకు సమాన ఆస్తి హక్కు వంటి ఎన్నో విప్లవాత్మక చట్టాలు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం వ్యవస్థాపకులు, స్వర్గీయ ఎన్టీఆర్ దే అన్నారు. కోటి మంది సభ్యత్వం కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ కూడా తెలుగుదేశమే అన్నారు.

కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక పథకాలను చేపడుతున్నారని మంత్రి గొట్టిపాటి వివరించారు. గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా కృష్ణా జిల్లా తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. అదే విధంగా కార్యకర్తల కుటుంబాల గురించి కూడా వ్యక్తిగతంగా ఆలోచించి రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నారని తెలిపారు. మహానాడు అంటేనే కార్యకర్తల పండుగ అని చెప్పిన మంత్రి గొట్టిపాటి, తెలుగుదేశం పార్టీ ఇబ్బందుల్లో ఉన్న సమయాల్లో, వైసీపీ నేతల ఘాతకాలకు ఎదురొడ్డి, ఎన్ని ఇబ్బందులొచ్చినా నిలబడి, పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చారని కార్యకర్తలను మంత్రి గొట్టిపాటి ప్రశంసించారు. కార్యక్రమంలో నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఏపీ పోలీస్ ఆధ్వర్యంలో ఎఐ హ్యాకథాన్




(ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ జాతీయ స్థాయిలో ఎఐ హ్యాకథాన్ను నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. పోలీసింగ్, ప్రజాసేవలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలను అన్వేషించడమే లక్ష్యంగా ఈ ఎఐ హ్యాకథాన్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం జూన్ 27,28, 29 తేదీలలో గుంటూరులోని ఆర్. వి. ఆర్ జె. సి ఇంజనీరింగ్ కాలేజీ లో నిర్వహించనున్నారు. ఈ ఎఐ హ్యాకథాన్ ఈవెంట్కు ఆర్. వి. ఆర్ జె. సి ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం అధికారిక హోస్టింగ్ పార్టనర్ గా వ్యవహరిస్తోంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉన్నతాధికారులు, దేశవ్యాప్తంగా ఉన్న ఐటీ రంగ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారిక పోస్టర్ను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ కు అనుగుణంగా, పరిపాలనలో ఆధునిక సాంకేతికతను అమలు చేయాలనే సంకల్పంతో ఈ హ్యాకథాన్ నిర్వహిస్తున్నారు.. శాస్త్రీయంగా, ఆచరణాత్మకంగా ఉండే ఎఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ఇది ఒక వ్యూహాత్మక వేదికగా నిలవనుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ విభాగం 4సైట్ ఏఐ సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. హ్యాకథాన్ సందర్భంగా ముఖ్యమంత్రి అధ్యక్షతన ప్రత్యేక ఏఐ సింపోజియం నిర్వహించనున్నారు. ఇందులో ప్రభుత్వ నిర్ణయాధికారులు, పరిశ్రమ యజమానులు, పెట్టుబడిదారులతో నేరుగా మంతనాలు జరిపే అరుదైన అవకాశం పాల్గొనేవారికి లభిస్తుంది. ఈ ప్రెస్టీజియస్ హ్యాకథాన్లో దేశీయ, అంతర్జాతీయ ఐటీ సంస్థలు, స్టార్టప్స్, విద్యాసంస్థలు పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆహ్వానిస్తోంది.

అవార్డుల ఎంపిక కమిటీలో సీనియర్ ఐపిఎస్ అధికారులు, పరిశ్రమ నిపుణులు, అకడమిక్ పరిశోధకులు సభ్యులుగా ఉంటారు. ప్రథమ విజేతలకు నగదు బహుమతులు కూడా ఇస్తారు. ఎంపికైన టీమ్లకు బోర్డింగ్, లాడ్జింగ్ ఖర్చులు చెల్లిస్తారు. హ్యాకథాన్కు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు. ఎంపికైన బృందాలకు ఉచితంగా బస్సు, భోజన సదుపాయాలు కల్పిస్తారు. అర్హత సాధించిన బృందాలకు పోలీస్ విభాగం సర్టిఫికేట్లు అందించడంతో పాటు, అత్యుత్తమ ప్రదర్శన చేసిన బృందాలకు నగదు బహుమతులు లభిస్తాయి.

## గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని తొలగించబోం
# ఆందోళన చెందవద్దు

● గ్రామ వార్డు సచివాలయాల సంఖ్యను తగ్గించే ఆలోచన ప్రభుత్వానికి లేదు ● గ్రామ వార్డు సచివాలయాల ద్వారా రియల్ టైంలో ప్రజలకు మరిన్ని సేవలు ● ఎబిసి కేటగిరీలుగా సచివాలయాల విభజన సిబ్బంది సర్దుబాటుకు చర్యలు ● సిబ్బంది సర్దుబాటు చేశాకే సచివాలయాల సిబ్బంది బదిలీలు చేపడతాం ● సచివాయాల పనితీరు నిరంతరం ● పర్యవేక్షణకు మూడు అంచెల విధానం ● రాష్ట్ర మంత్రి శ్రీబాల వీరాంజనేయ స్వామి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులెవరినీ తొలగించ బోమని అలాగే వాటి సంఖ్యను తగ్గించే ఆలోచన ప్రభుత్వానికి లేదని దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర గ్రామ,వార్డు సచివాలయాలు,సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా.బాల వీ రాంజనేయస్వామి స్పష్టం చేశారు.బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాల రేషన లైజేషన్ కు ఇటీవల జిఓ జారీ చేయడం జరిగిందని సచివాలయాల ద్వారా రియల్ టైంలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించే విధంగా వాటిని తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు.ఇందుకుగాను సచివాలయాలను ఎబిసి అనే మూడు కేటగిరీలుగా విభజించామని ఆప్రకారం సిబ్బందిని సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అనగా 2500 జనభా గల గ్రామ సచివాలయంలో 6గురు సిబ్బంది,2500-3000 జనాభా గల సచివాలయాల్లో 7రు,3వేలకు పైన జనాభా గల సచివాలయాల్లో 8మంది సిబ్బంది ఉండేలా విభజించామని, అంతేగాక క్లస్టర్ విధానాన్ని అనుసరించడం జరుగుతుందని అందుకు అనుణంగా సిబ్బందిని సర్దుబాటు చేశాక వారి బదిలీలను చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.అందుకే ప్రస్తుత సాధారణ బదిలీల సమయంలో సచివాలయాల సిబ్బంది బదిలీల ప్రక్రియను చేపట్టబోమని అన్నారు.ప్రస్తుతం కొన్ని సచివాలయాల్లో 10 మంది వరకూ సిబ్బంది ఉండగా కొన్నిచోట్ల ముగ్గురు నలుగురు సిబ్బందితో కూడా అవి నడుస్తున్నాయని చెప్పారు.దానివల్ల కొన్ని చోట్ల ఎక్కువ పని ఒత్తిడి కొన్ని చోట్ల తగిన పనిలేని పరిస్థితులు ఉన్నాయని అలాంటి సమస్యలన్నిటినీ పరిష్కరించి సిబ్బంది అందరికీ పూర్తి స్థాయిలో పని కల్పించి తద్వారా ప్రజలకు రియల్ టైంలో మరిన్ని సేవలు సకాలంలో అందే విధంగా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి వీరాంజనేయ స్వామి పునరుద్ఘాటించారు. అదే విధంగా త్వరలో మూడు అంచెల విధానాన్ని అమలులోకి తీసుకురానున్నట్టు మంత్రి వీరాంజనేయస్వామి వెల్లడించారు.అనగా జిల్లా,మండల,అసెంబ్లీ నియోజకర్గ స్థాయిలో ప్లానింగ్ బోర్డులు ఏర్పాటు చేసి జిల్లా స్థాయిలో జిల్లా అధికారి,మండల స్థాయిలో ఎంపిడిఓ, నియోజకవర్గ స్థాయిలో ఒక అధికారికి కొంతమంది సిబ్బిందిని ఇచ్చి వారి ద్వారా గ్రామ వార్డు సచివాలయాల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి బాలవీరాంజనేయ స్వామి మీడియాకు వివరించారు. ఈసమావేశంలో గ్రామ,వార్డు సచివాలయాల డైరెక్టర్ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# మరో రెండు రోజులు వర్షాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఉత్తర కర్ణాటక-గోవా తీరాల నుండి కోస్తాంధ్ర వరకు సముద్ర మట్టానికి 3.1కి.మీ ఎత్తు వరకు ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు.

దీని ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజులు మేఘావృతమైన వాతావరణంతో పాటు చెదురుమదురుగా భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50కిమీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. పిడుగులతో కూడిన భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గురువారం(22-05-25) రాష్ట్రంలో అక్కడక్కడ భారీవర్షాలు,విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు,బాపట్ల జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

శుక్రవారం(23-05-25) అల్లూరి సీతారామరాజు జిల్లాలో మోస్తారు నుంచి భారీ వర్షాలు,శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

బుధవారం రాత్ర 7 గంటల నాటికి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 52మిమీ, అనంతపురం జిల్లా చిన్నమూష్టరులో 51.5మిమీ, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 50మిమీ, గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో 48మిమీ, కృష్ణా జిల్లా గిలకలడిందిలో 47మిమీ, 43 ప్రాంతాల్లో 30మిమీ కు పైగా వర్షపాతం రికార్డైందన్నారు.

## ఎంటెక్ నుంచి ఉద్యమంలోకి
# నంబాల కేశవరావు ప్రస్థానం

● ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత బసవరాజు అలియాస్ నంబాల కేశవరావు మృతి ● 2018లో గణపతి తర్వాత పార్టీ సుప్రీం కమాండర్‌గా బాధ్యతలు ● శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట స్వగ్రామం ● వరంగల్ ఆర్ఈసీలో ఎం.టెక్, అక్కడే విప్లవ భావజాలం వైపు ఆకర్షణ ● 1983లో అజ్ఞాతంలోకి, అప్పటినుంచి గ్రామంతో సంబంధాలు కట్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మావోయిస్టు పార్టీకి చెందిన అత్యంత కీలకమైన అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఛత్తీస్గఢ్లో జరిగిన భీకరమైన ఎదురుకాల్పుల్లో మరణించారు. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్వయంగా ధ్రువీకరించారు. మావోయిస్టు ఉద్యమానికి ఇది పెద్ద ఎదురుదెబ్బగా భద్రతా వర్గాలు భావిస్తున్నాయి.

ఛత్తీస్గఢ్లోని నారాయణపూర్ జిల్లా మాఢ్ అటవీ ప్రాంతంలో బుధవారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఈ ఎన్కౌంటర్ చోటుచేసుకుంది. ఈ కాల్పుల్లో మొత్తం 27 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారికంగా ప్రకటించారు. మరణించిన వారిలో నంబాల కేశవరావు కూడా ఉన్నట్లు గుర్తించారు. ఇటీవల లొంగిపోయిన కొందరు మావోలు నంబాల కేశవరావును గుర్తించినట్టు సమాచారం. ఆయన తలపై రూ.1.5 కోట్ల భారీ రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు.

నంబాల కేశవరావు నేపథ్యం నంబాల కేశవరావు స్వస్థలం ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం జియన్నపేట గ్రామం. ఆయన 1995లో జన్మించినట్లు సమాచారం. ఆయన తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. కేశవరావుకు ఒక సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. ప్రాథమిక విద్యను తన సొంత ఊరిలోనే పూర్తి చేసిన కేశవరావు, ఉన్నత పాఠశాల విద్యను టెక్కలి మండలం తలగాంలోని తన తాతగారి గ్రామంలో అభ్యసించారు. అనంతరం టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్లో చేరారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ, డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న తరుణంలో వరంగల్లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ప్రస్తుత నిట్)లో ఆయనకు ప్రవేశం లభించింది. బీటెక్ పూర్తిచేసిన తర్వాత కేశవరావు ఎం.టెక్ కూడా పూర్తిచేశారు. ఉన్నత విద్యావంతుడైన ఆయన, 1983లో పూర్తిస్థాయిలో అజ్ఞాతంలోకి వెళ్లిపోయి నక్సల్బరి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి ఆయన తిరిగి స్వగ్రామానికి రాలేదని గ్రామస్థులు చెబుతుంటారు. సుదీర్ఘకాలం మావోయిస్టు ఉద్యమంలో పనిచేసిన ఆయన, గణపతి తర్వాత పార్టీలో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. ఇప్పుడు ఆయన మరణంతో పార్టీకి గట్టి దెబ్బ తగిలినట్లయింది.

**మావోయిస్టు ఉద్యమంలోకి ప్రవేశం, కీలక పాత్ర**

ఇంజినీరింగ్ విద్యార్థిగా ఉన్న రోజుల్లోనే పీపుల్స్ వార్ గ్రూపు సిద్ధాంతాల పట్ల కేశవరావు ఆకర్షితులయ్యారు. 1980లో శ్రీకాకుళంలో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ ఏబీవీపీ విద్యార్థి సంఘాల మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో కేశవరావును పోలీసులు అరెస్ట్ చేశారు.

మావోయిస్టు పార్టీలో చేరిన తర్వాత ఆయన తన పేరును బసవరాజుగా మార్చుకున్నారు. 1987లో బస్తర్ అడవుల్లో ఎల్టీటీఈ మాజీ సైనికుల వద్ద గెరిల్లా యుద్ధ తంత్రాలు, ఆయుధ వినియోగంలో ప్రత్యేక శిక్షణ పొందారు. ముఖ్యంగా ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో ఆయనది అందెవేసిన చేయి అని చెబుతారు. పీపుల్స్ వార్ వ్యవస్థాపకుల్లో ఒకరిగా ఉన్న కేశవరావు, కాలక్రమేణా మావోయిస్టు పార్టీలో కీలక స్థాయికి ఎదిగారు.

మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్కు అధిపతిగా కూడా ఆయన పనిచేశారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 2018లో అప్పటి మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గణపతి (ముప్పాళ్ల లక్ష్మణరావు) రాజీనామా చేయడంతో, ఆ బాధ్యతలను బసవరాజు స్వీకరించారు.

**ప్రధాన దాడుల్లో సూత్రధారిగా ఆరోపణలు..**

దేశవ్యాప్తంగా జరిగిన అనేక విధ్వంసక ఘటనలకు బసవరాజు సూత్రధారి అని భద్రతా దళాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా, 2010లో ఛత్తీస్గఢ్ దంతెవాడలో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతికి కారణమైన భీకర దాడి, అలాగే 2019లో మహారాష్ట్రలోని గడ్చిరోలిలో 15 మంది పోలీసుల మృతికి కారణమైన పేలుళ్ల ఘటన వెనుక బసవరాజు కీలక పాత్ర పోషించారని అధికారులు పేర్కొంటున్నారు. ఆయన మృతితో మావోయిస్టు ఉద్యమానికి తీవ్ర నష్టం వాటిల్లిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు
# ప్రజలు భాగస్వామ్యం కావాలి

● పాత భవనాల్లోని వైరింగ్ పటిష్టత ఆధారంగా విద్యుత్ ఉపకరణాలు వినియోగించాలి ● ప్రతి గదికి ఎంసీబీలను ఏర్పాటు చేసుకోవాలి ● ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలి ● స్మోక్ డిటేక్టర్లను, ఎగ్జాస్ట్ ఫ్యాన్‌లు ఏర్పాటు చేసుకోవాలి ● ప్రతి భవనానికి కచ్చితంగా బ్రీతింగ్ బాల్కాని ఉండాలి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటుందని ప్రజలు కూడా అగ్ని ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ డి.జి. మాదిరెడ్డి ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రం లోని పెద్ద పెద్ద నగరాల్లోని ఓల్డ్ సిటీల్లో అనుకోని అగ్నిప్రమాదం సంభవిస్తే ప్రమాద స్థాయి ఎక్కువగా ఉంటుందని, రహదారులు ఇరుకుగా ఉండటం, షాపుల పై అంతస్థుల్లో నివాస గృహాలు ఉండటం ఇలా పలు కారణాలు ఉంటున్నాయన్నారు. ఉదాహరణకు ఇటీవల హైదరాబాద్ ఛార్మినార్ వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో మృతుల సంఖ్య అధికంగా ఉండటానికి కూడా ఇవే కారణాలుగా స్పష్టమవుతున్నాయన్నారు. మన రాష్ట్రంలోనూ విజయవాడ, విశాఖ, తిరుపతి తదితర పెద్ద పట్టణాల్లో సైతం ఈ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. కావున ప్రతి ఒక్కరూ ముందు జాగ్రర్త చర్యలు తీసుకుంటే ప్రమాదాలను నివారించిన వారిమవుతామని వివరించారు.ాత భవనాల్లోని విద్యుత్ వైరింగ్ ఇప్పుడు మనం వాడుతున్న విద్యుత్ ఉపకరణాల లోడ్ ను తట్టుకునే విధంగా మార్పు చేసుకోవాలని కోరారు. దీంతో షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలను సగానికి పైగా తగ్గించవచ్చున్నారు. నూతన భవనాల్లో, పాత భవనాల్లో ఎఫ్ఆర్ఎల్ఎస్ వైర్ ను వాడటం వల్ల అధిక ప్రయోజనం ఉంటుందన్నారు. అలాగే ప్రతి గదికి మైక్రో సర్క్యూట్ బ్రేకర్స్ (ఎంసీబీ)లను ఏర్పాటు చేసుకోవాలని, ఏసీలను బిగించే సమయంలోనే వైర్ కెపాసిటీని ఒక సారి పరిశీలించాలని, అలాగే ప్రతి భవనానికి ఎర్తింగ్ చేయించుకోవాలని కోరారు. తక్కువ ఖర్చుతో వీటిని అమర్చుకుంటే నిశ్చింతగా ఉండచ్చని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ లేదా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువగా పొగ కమ్ముకోవడంతో ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని, కావున ప్రతి గృహంలో స్మోక్ మేనేజ్ మెంట్ లో భాగంగా స్మోక్ డిటెక్టర్లు, ఎగ్జాస్ట్ ఫ్యాన్ లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి గృహానికి బ్రీతింగ్ బాల్కాని ఏర్పాటు చేసుకుంటే అధిక ఫలితం ఉంటుందన్నారు. మన రాష్ట్రంలోని శ్రీకాకుళంలో ఓ షాపింగ్ మాల్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నిమాపక సిబ్బంది లోపలకు వెళ్లడానికే ఆరుగంటల సమయం పట్టిందని, లోపన ఉన్న దుస్తులు కాలడంతో అధిక పొగ కమ్మేసిందని, దీంతో చాలా మంది ఊపిరాడక ఇబ్బంది పడ్డారన్నారు. ఈ పరిస్థితి ఇతర ప్రాంతాల్లో తలెత్తకుండ ప్రతి అపార్ట్ మెంట్ ఎన్ ఓ సీ ఇచ్చే సమయంలోనే అన్ని ఏర్పాట్లు పరిశీలిస్తున్నామన్నారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో పాటిస్తున్న నిబంధనలు ప్రజల మేలు కోసమేనన్నారు. సమావేశంలో అగ్నిమాపక శాఖ డైరెక్టర్ డి. మురళీ మోహన్, అడిషనల్ డైరెక్టర్ టి. ఉదయ్ కుమార్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కె. వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఆదర్శంగా పనిచేస్తే
# తగిన గుర్తింపు : డీజీపీ జితేంద్ర

● ఉత్తమ పోలీసు అధికారిగా బాలానగర్ ఎస్ హెచ్ ఓ
● సీఐ నరసింహా రాజుకు ప్రశంసా పత్రం అందజేసిన డీజీపీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విధి నిర్వహణలో ఆదర్శంగా పనిచేసే పోలీసు అధికారులకు తగిన గుర్తింపు ఉంటుందని తెలంగాణ డిజిపి జితేంద్ర అన్నారు. బుధవారం రాష్ట్రంలో పలు పోలీస్ స్టేషన్ నుండి ఎంపికైన ఉత్తమ పోలీసు అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసిన అధికారులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. బాలానగర్ సీఐ నర్సింహ రాజు ఉత్తమ ఎస్ హెచ్ ఓ గా ఎంపికైన సందర్భంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదగా ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా బాలనగర్ ఎస్ హెచ్ ఓ నరసింహారాజు మాట్లాడుతూ తాను పోలీసు ఉద్యోగంలో చేరిన రోజు కంటే ఉత్తమ పోలీస్ అధికారిగా ఎంపికైనందుకు ఆనందంగా ఉందన్నారు. పోలీసు ఉద్యోగంలో చేరినప్పటి నుండి ప్రజల దైనందిన జీవితాల్లో వెలుగు చూడాలన్న ఉద్దేశంతో పోలీసు ఉన్నతాధికారుల ఆలోచనలు, సలహాలు తీసుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం మూలంగానే తనకు ఈ అవార్డు లభించిందన్నారు. తనకు సలహాలు ఇచ్చి ముందు నడిపించిన ఉన్నతాధికారులకు ప్రత్యేకించి ప్రజలకు ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ అవార్డుతో తనకు మరింత బాధ్యత పెంచిందని భవిష్యత్తులో సమాజా అభివృద్ధికి నా వంతు బాధ్యతగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఉత్తమ ఎస్ హెచ్ ఓ లో తొమ్మిదవ స్థానం లభించడం గర్వంగా ఉందన్నారు.

## నేటి నుంచి తెలంగాణ ఇంటర్ సంప్లిమెంటరీ పరీక్షలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రేపటి నుంచి తెలంగాణ ఇంటర్మీ డియట్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నా యి. మే 22 నుంచి 29, 2025 వరకు జరుగనుండగా.. ఉదయం 9:00-12:00 గంటల వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2:30-5:30 గంటల వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నారు. కాగా 2,66,207 మంది ఫస్టియర్ పరీక్షలు, 1,47,390 మంది సెకండియర్ పరీక్షలకు హాజరు కానున్నారు. ఇక సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3-6, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ జూన్ 9-10, ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ జూన్ 11, ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ జూన్ 12న జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 892 కేంద్రాలలో ఈ పరీక్షలు జరుగుతాయని మాల్ప్రాక్టీస్కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డు ప్రకటించింది.

సూర్య
విజయవాడ
గురువారం
22 మే 2025



సంపాదకీయం
editpage@suryaa.com

## కెసిఆర్ కి కాళేశ్వరం ముప్పు తప్పదా ?

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రతి చిన్న పరిణామం గట్టి ప్రభావాన్ని చూపుతుంది. రాష్ట్ర స్థాపన నుండి ఇప్పటివరకు, ఈ ప్రాంత రాజకీయాలు తీవ్రమైన పోటీ, వ్యూహాత్మక కుట్రలు, మరియు జనాభా మద్దతుతో కూడుకున్న సవాళ్లతో నిండివున్నాయి. ఇందులో ముఖ్య వ్యక్తిగా కనిపిస్తున్న వ్యక్తి కేసీఆర్ (కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు) బీఆర్ఎస్ పార్టీ నేతగా, తెలంగాణ రాజకీయాల్లో విప్లవాత్మక నాయకుడిగా పేరు సంపాదించారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయి తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆయన రాజకీయ ప్రస్థానం ఎన్నో కీలక మలుపులను తీసుకుంది.

ఇప్పటికే రాష్ట్రంలో అనేక ప్రభుత్వ నిర్మాణాలు, అభివృద్ధి పథకాలు, ముఖ్యంగా పలు నీటి ప్రాజెక్టులు ప్రజల జీవన ప్రమాణాలను మార్పు చేశాయి. వాటిలో "కాళేశ్వరం" ప్రాజెక్టు అత్యంత ముఖ్యమైనది. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో నీటి సరఫరా, వ్యవసాయ అభివృద్ధి, మరియు పర్యా వర ణ పరిరక్షణకు సంబంధించిన అనేక ఆశలు పెట్టుకున్నారు ప్రజలు.

కెసి ఆర్ గతంలో ఎన్నో సార్లు కాళేశ్వరం ప్రాజెక్టును తన బ్రెయిన్ చైల్డ్ గా చెప్పుకున్నారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడిన ప్రాజెక్టుగా నిలిచింది. అయితే, ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అనేక అవకతవకలు, వ్యయ వృద్ధి, నిర్మాణ లోపాలు, మరియు రాజకీయ ప్రభావాలు ప్రస్తుతం తీవ్రంగా చర్చకు వస్తున్నాయి.

కేసీఆర్, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన తర్వాత, రాష్ట్రానికి సాగునీరు, తాగునీరు, మరియు పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా పేర్కొనబడింది. కేసీఆర్ ఈ ప్రాజెక్టును తన "బ్రెయిన్‌చైల్డ్"గా అభివర్ణించారు, మరియు ఇది రాష్ట్రానికి శాశ్వత నీటి సరఫరా చేస్తుందని హామీ ఇచ్చారు.

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ప్రకారం, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ. 81,911 కోట్లుగా ప్రణాళిక చేయబడినప్పటికీ, ఇది రూ. 1.47 లక్షల కోట్లకు పెరిగింది. ఈ వ్యయ వృద్ధి కారణంగా, ప్రాజెక్టు ఆర్థికంగా అనవసరమైందని నివేదికలో పేర్కొనబడింది. ప్రతి రూపాయి ఖర్చుకు కేవలం 52 పైసల లాభం మాత్రమే వస్తుందని, ఇది ప్రాజెక్టు ఆర్థిక స్థిరతపై ప్రశ్నలు లేవనెత్తింది.

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్ డి ఎస్ ఏ ) నివేదిక ప్రకారం, మెదిగడ్డ, అన్నారం, మరియు సుందిల్లా బ్యారేజీలు స్థిరమైన రాతి భూములపై కాకుండా, ఇసుక భూములపై నిర్మించబడ్డాయి. ఇది నిర్మాణ లోపాలకు దారితీసింది. మెదిగడ్డ బ్యారేజీలో పిలర్స్ కుంగిపోయిన ఘటన, ప్రాజెక్టు నాణ్యతపై తీవ్ర విమర్శలకు దారితీసింది.

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అనియమాలపై విచారణ కోసం తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ పి.సి. ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్, ప్రాజెక్టులో జరిగిన అవకతవకలు, నిర్మాణ లోపాలు, మరియు పాలకుల పాత్రపై విచారణ చేపట్టింది. ప్రారంభంగా జూన్ 30, 2024లో నివేదిక సమర్పించాల్సి ఉన్నప్పటికీ, విచారణలో ఎదురైన సవాళ్ల కారణంగా కమిషన్ గడువు పలు మార్లు పొడిగించబడింది. తాజాగా, కమిషన్ గడువు 2025 జూలై 31 వరకు పొడిగించబడింది.

కమిషన్, ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, మరియు ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేసింది. వీరు 2025 జూన్ 5 మరియు 6 తేదీల్లో,9 తేదిల్లో కమిషన్ ముందు హాజరుకావాల్సి ఉంది. ఇవాల్టి వరకు, కమిషన్ 50 మందికి పైగా అధికారులకు, ఇంజనీర్లకు, మరియు కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసింది.

కమిషన్ నివేదికలో ప్రాజెక్టు నిర్మాణం సంభందించి కొన్ని కీలక అధికారులను కమిషన్ విచారించింది. . ముఖ్యంగా కేసీఆర్ రాజకీయ నాయకుడిగా ఉండగా ఈ ప్రాజెక్టు చేపట్టడం, ఖర్చుల పెరుగుదల, పనుల నాణ్యత, అనుమానాస్పద చర్యలు ఇలా అనేక అంశాలు దృష్టికి వచ్చాయి. ఈ నేపథ్యంలో కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసి, విచారణలో పాల్గొనాలని కోరింది. ఈ నోటీసుల పరిమితి కేవలం ఫార్మల్ సవాల్ మాత్రమే కాకుండా కేసీఆర్ రాజకీయ ప్రస్థానంలో తీవ్ర సంక్షోభానికి మూలంగా మారింది.

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలు, నిర్మాణ లోపాలు, మరియు విచారణల ఫలితాలు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రాజెక్టులో జరిగిన లోపాలు, నిర్ణయాలపై సమగ్ర విచారణ ద్వారా నిజాలు వెలుగులోకి రావడం, ప్రజల్లో ఆయనపై నమ్మకాన్ని తగ్గించవచ్చు.

కమిషన్ నివేదికలో ప్రాజెక్టు నిర్మాణం సంభందించి కొన్ని కీలక అధికారులపైన అనేక ప్రశ్నలు చెలాయించారు. ముఖ్యంగా కేసీఆర్ రాజకీయ నాయకుడిగా ఉండగా ఈ ప్రాజెక్టు చేపట్టడం, ఖర్చుల పెరుగుదల, పనుల నాణ్యత, అనుమానాస్పద చర్యలు ఇలా అనేక అంశాలు దృష్టికి వచ్చాయి. ఈ నేపథ్యంలో కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసి, విచారణలో పాల్గొనాలని కోరింది. ఈ నోటీసుల పరిమితి కేవలం ఫార్మల్ సవాల్ మాత్రమే కాకుండా కేసీఆర్ రాజకీయ ప్రస్థానంలో తీవ్ర సంక్షోభానికి మూలంగా మారింది.

ప్రత్యర్థి పార్టీలు ఈ విచారణను కేసీఆర్‌పై దాడి చేయడానికి ఉపయోగించుకుంటాయి. ముఖ్యంగా కాంగ్రెస్, వైయస్ఆర్ కాంగ్రెస్ వంటి పార్టీలకు ఇది గట్టి ఆయుధంగా మారి, బీఆర్ఎస్ పార్టీపై సామాజిక ప్రహారాన్ని కేంద్రీకరించవచ్చు. ఇది వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కచ్చితంగా ప్రతికూల పరిస్థితుల్లో పడే అవకాశం ఉంది. ఈ దర్యాప్తు కేసీఆర్ పట్ల బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో కూడా అనేక చర్చలకు దారితీస్తుంది. కొన్ని వార్డ్, నాయకత్వ స్థాయిలలో దానిని వ్యతిరేకించుకునే లేదా మేనేజ్మెంట్ విధానాల్లో మార్పులు తీసుకోవాలని సూచనలొచ్చే అవకాశం ఉంది. కొందరు పార్టీ నాయకులు ఈ పరిణామం వల్ల తమ రాజకీయ భవిష్యత్తును గురించి ఆందోళన చెందవచ్చు. ఏదేమైనా కాళేశ్వరం కాటు మాత్రం ఈ సారి కెసిఆర్ కి తప్పేలా లేదు.



## మోడికి ధీటైన ప్రధాని ఎవరు?

■ తన శైలితో రాజకీయ మార్పులు తీసుకువచ్చిన మోడీ ■ 75 ఏళ్లకు పైబడినవారు రాజకీయాల్లో ఉండకూడదన్నది బీజేపీ విధానం ■ త్వరలో 75వ పుట్టిన రోజు జరుపుకోబోతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ■ మరి రాజకీయాలకు మోడీ స్వస్తి చెపుతారా? ■ మోడీ వారసెడెవర్నది దేశ వ్యాప్తంగా ఇప్పటికే చర్చ

తేజస్వి
హైదరాబాద్

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టిన రోజు దిశగా అడుగులు వేస్తున్న సమయంలో, ఆయన తర్వాత దేశాన్ని నాయకత్వం వహించగల వ్యక్తి ఎవరు అనే ప్రశ్న రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చగా మారింది. నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానం భారతదేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేకస్థానాన్ని కలిగించింది. ఆయన 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా రాజకీయ నాయకత్వ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి 2014లో భారత ప్రధాని పదవిని చేపట్టే వరకు, మోడీ తన శైలితో రాజకీయ మార్పులు తీసుకువచ్చారు. 2014లో జరిగిన లోక్సభ ఎన్నికల్లో బీజేపీకి పూర్తి మెజారిటీ సాధించడంలో మోడీ పాత్ర అపూర్వం. 2019లో మరోసారి తిరిగి అధిక మెజారిటీతో అధికారంలోకి వచ్చిన మోడీ తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేశారు. 2024 ఎన్నికల అనంతరం, మోడీ మూడవసారి ప్రధానిగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నప్పటికీ, ఆయన వయస్సు 75కి చేరుకోవడం తో పార్టీ లోపల కొత్త నాయకత్వ మార్పు అనివార్యం అయ్యే అవకాశముంది. బీజేపీ సంస్కరణల ప్రకారం, 75 ఏళ్లకు పైబడినవారు సక్రియ రాజకీయాల్లో ఉండకూడదనే విధానం ఉండటంతో, ఈ వయస్సు దాటిన తర్వాత మోడీకి పాలనలో కొనసాగడమా? లేక పక్కన పడిపోవడమా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

ఇటీవల కాలంలో, మోడీ పాలనలో తీసుకున్న పలు నిర్ణయాలు %-% ఆర్టికల్ 370 రద్దు, రామమందిర నిర్మాణం, కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ ఉత్పత్తిలో నాయకత్వం, జి20 సమ్మేళనం విజయవంతం %-% ఆయన వ్యక్తిత్వాన్ని భద్రమైన నాయకుడిగా ముద్రించాయి. బీజేపీలో ప్రస్తుతం మూడుగురు నాయకులు ప్రధానంగా ఈ పదవికి సంబంధించి చర్చలలో ఉన్నారు. అమిత్ షా – కేంద్ర హోం మంత్రిగా దేశ భద్రతా వ్యవస్థను పటిష్టంగా తీర్చిదిద్దిన నాయకుడు. మోడీకి అత్యంత సమీప వ్యక్తి. నితిన్ గడ్కరీ –రవాణా, హైవేలు, మౌలిక సదుపాయాల శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన అభివృద్ధి వాది. యోగి ఆదిత్యనాథ్ %-% ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ధీటైన పాలన, హిందుత్వ ప్రభావంతో ప్రజల్లో విశేష ఆదరణ పొందిన నేత.

**అమిత్ షా కి అవకాశమెంత?**

అమిత్ షా భారతదేశ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన మరియు శక్తివంతమైన నేతలలో ఒకరు. ఆయనకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో 1980ల నుంచీ ప్రత్యేక అనుబంధం ఉంది. గుజరాత్లోని అహ్మదాబాద్కు చెందిన అమిత్ షా, స్వాతంత్ర్య ఉద్యమం నేపథ్యంతో రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్నారు. ఆయన మొదట విద్యార్థి రాజకీయాల్లో పనిచేసిన తర్వాత భాజపాలో చేరారు. 1991లో ఆయన గుజరాత్లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమిత్ షా ఆయన మంత్రిమండలిలో కీలక బాధ్యతలు నిర్వహించారు.

2014లో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత, అమిత్ షా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆయన నాయకత్వంలో బీజేపీ అనేక రాష్ట్రాల్లో విజయం సాధించింది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ 2017 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గొప్ప విజయం సాధించడంలో అమిత్ షా వ్యూహాత్మక కృషి కీలకంగా నిలిచింది. ఆయన నియామకాలలో, బూత్ స్థాయిలో కార్యకర్తల మద్దతును పెంపొందించడంలో, పార్టీ నిర్మాణాన్ని శక్తివంతంగా చేయడంలో చూపిన చాతుర్యం పార్టీకి గణనీయంగా లాభించింది.





2019లో మళ్లీ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, అమిత్ షా కేంద్ర హోంమంత్రిగా నియమితులయ్యారు. ఈ పదవిలో ఆయన తీసుకున్న ప్రధాన నిర్ణయాల్లో ఆర్టికల్ 370 రద్దు, జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హోదా తొలగింపు, సిటిజన్షిప్ అమెండ్మెంట్ యాక్ట్ (సి ఏ ఏ ), నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ ఆర్ సి ) వంటి సంచలనాత్మక విధానాలు ఉన్నాయి. దేశ భద్రత, టెర్రరిజం నియంత్రణ, అంతర్గత శాంతి వ్యవస్థపై ఆయన మోడీ ప్రభుత్వ దృక్పథానికి శక్తివంతమైన స్వరంగా నిలిచారు.

మోడీ తర్వాత బీజేపీలో అమిత్ షా ప్రధాన నాయకత్వ స్థానానికి అర్హుడు అనే అభిప్రాయం బలంగా ఉంది. ఆయనకు ఉన్న అనుభవం, మద్దతు, నిర్వాహక నైపుణ్యం ఈ అవకాశాన్ని మరింత బలపరుస్తాయి. కానీ అమిత్ షా కొందరి మదిలో కఠిననాయకుడిగా ఉన్న చిత్తాన్ని కలిగించవచ్చు. దానివల్ల పార్టీ అధిష్టానంలో అగ్రనాయకుడిగా ఎంపికలో కొంత ప్రతిబంధకమవుతుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

**నితిన్ గడ్కరీ రేసులో ఎక్కడా ?**

నితిన్ గడ్కరీ మహారాష్ట్రకు చెందిన ప్రముఖ బీజేపీ నేత. ఆయన రాజకీయ ప్రస్థానం అత్యంత శ్రమతో కూడుకున్నదిగా పేర్కొనబడుతుంది. గడ్కరీ ఓ మంచి నిర్వాహకుడు, అభివృద్ధి దిశగా దృష్టిసారించిన మంత్రి, మరియు ప్రజలతో మమేకమైన నాయకుడిగా పేరు పొందారు. ఆయన 1957లో నాగ్పూర్లో జన్మించారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు.

గడ్కరీ మహారాష్ట్రలో రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధికి మార్గదర్శకునిగా నిలిచారు. 1995%-%1999 మధ్య మహారాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రిగా ఆయన ఎనలేని సేవలు చేశారు. ఆయన నాయకత్వంలో ముంబై%-%పుణే ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణం జరిగింది, ఇది భారతదేశంలో మొట్టమొదటి ఎక్స్ప్రెస్ వే. 2014 నుంచి ఆయన కేంద్ర రోడ్డు రవాణా మరియు హైవే మంత్రిగా సేవలు అందిస్తున్నారు. ఆయన మార్గదర్శకతలో భారత్లో రోడ్డు నిర్మాణం వేగంగా పెరిగింది. రోజుకు సగటున 30 కిలోమీటర్లకు పైగా రోడ్ల నిర్మాణం జరిగేలా చేశారంటే అది ఆయన ప్రత్యేకత.

**యోగి మోడికి ప్రత్యామ్నాయం కాగలరా ?**

యోగి ఆదిత్యనాథ్ అసలు పేరు అజయ్ సింగ్ బిష్ట్. ఆయన 1972లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని పౌరి గఢ్వాల్ జిల్లాలో జన్మించారు. విద్యార్థి దశ నుంచే ఆయన హిందూ ఆధ్యాత్మిక సంప్రదాయాలపై ఆసక్తి కనబరిచారు. అనంతరం ఆయుధ గోరక్ష్ పీఠాధిపతిగా స్వామి ఆదిత్యనాథ్ దిశానిర్దేశనలో బౌద్ధికంగా ఎదిగారు. తరువాత 1998లో, కేవలం 26 ఏళ్ల వయసులోనే గోరఖ్పూర్ లోక్సభ నియోజకవర్గం నుంచి బీజేపీ టికెట్పై ఎంపీగా గెలిచారు. ఆయన అప్పటి నుంచే రాజకీయంగా తన ప్రత్యేకతను చాటుకున్నారు.

2017లో బీజేపీ ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత, యోగి ఆదిత్యనాథ్ను సీఎం పదవికి నియమించారు. ఈ నిర్ణయం ఆశ్చర్యంగా ఉన్నా, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణను బీజేపీ వినియోగించుకుంది. సీఎం అయిన తర్వాత ఆయన తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలు జాతీయస్థాయిలో చర్చనీయాంశమయ్యాయి. వాటిలో ముఖ్యంగా గోకాశీల పైన నిషేధం, లవ్ జిహాద్పై చర్యలు, రోమియో స్క్వాడ్ల ఏర్పాటు, భూమి భూకబ్జాలపై క్రాక్డౌన్ తదితరాలు ఉన్నాయి.

2022లో రెండోసారి ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడం యోగి ఆదిత్యనాథ్కు మరింత ప్రాధాన్యం తీసుకువచ్చింది. మోడీ తర్వాత ఉత్తర భారతదేశంలో బీజేపీ ముఖచిత్రంగా యోగి ఎదిగారు. యోగి పాలనలో అభివృద్ధి పథకాలు ముందుకు సాగినా, కొన్ని సామాజిక అంశాలపై కఠిన వైఖరిని విమర్శలు ఎదుర్కొంటున్నాయి. మైనారిటీల పట్ల ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలను విమర్శకులు రాజ్యాంగ పరిరక్షణకు విరుద్ధంగా అభివర్ణించారు. అయితే, హిందుత్వ భావజాలాన్ని పట్టుకుని ఆయన దూకుడు కొనసాగుతూనే ఉంది.

యోగి ఆదిత్యనాథ్ పేరు మోడీ తర్వాత ప్రధాని పదవికి బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా బీజేపీలోని హిందుత్వ వర్గం యోగిని తమ నాయకుడిగా ముందుకు నెట్టే అవకాశం ఉంది. ఆయనకు ఉన్న ప్రజాదరణ, ఉత్తర భారతదేశంలో గట్టి సామాజిక ఆదరణ ఈ అవకాశాన్ని బలపరుస్తాయి. అయితే పార్టీ అధిష్ఠానంలో మోడీ, షా ద్వయం ఆధిపత్యాన్ని దృష్టిలో పెట్టుకుంటే, యోగికి పార్టీ అంతర్గత రాజకీయాల్లో ఇంకా ఎదగాల్సిన అవసరం ఉంది. ఇక రాజ్నాథ్ సింగ్ ,జేపీ నడ్డా లకు ప్రజాదరణ పరిమితంగా ఉన్న పరిస్థితుల్లో వారికి అవకాశాలు తక్కువే. భారతదేశ రాజకీయాల్లో గత దశాబ్దకాలంగా నరేంద్ర మోడీ గారి ఆధిపత్యం కొనసాగుతోంది. ఆయన 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి 2024 వరకు జరిగిన రెండు సాధారణ ఎన్నికల్లోను విశేష మెజారిటీతో విజయం సాధించి, భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త శకం ప్రారంభించారు. బీజేపీలో నరేంద్ర మోడీకి ప్రత్యామ్నాయంగా ఎవ్వరూ ఎదగలేదు. యోగి ఆదిత్యనాథ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ వంటి నాయకులు ఉన్నా, ఇంకా జాతీయ స్థాయిలో పార్టీకి, ప్రభుత్వానికి ముఖచిత్రంగా మోడీగారే నిలిచారు. ఎన్నికలలో ప్రచారంలో నరేంద్ర మోడీ పేరు లేకుండా బీజేపీకి ఓటు వేయడం చాలా రాష్ట్రాల్లో అసాధ్యం అన్నట్టే వాస్తవం.

మోడీగారి ఆధ్వర్యంలో 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంతో ముందుకు పోతున్న నేషనల్ విజన్ బీజేపీకి ఎన్నికల్లో ప్రధాన ఆయుధం. ఈ లక్ష్యాన్ని ముందుకు నడిపించగల నాయకుడు ప్రస్తుతం మోడీ తప్ప మరొకరే లేరు అనే నమ్మకాన్ని పార్టీ కూడా, ప్రజలు కూడా కలిగి ఉన్నారు. ఇది ఆయన మళ్లీ పదవిలో కొనసాగే అవకాశాన్ని పెంచుతుంది. మోడీగారి ఆధ్వర్యంలో 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంతో ముందుకు పోతున్న నేషనల్ విజన్ బీజేపీకి ఎన్నికల్లో ప్రధాన ఆయుధం. ఈ లక్ష్యాన్ని ముందుకు నడిపించగల నాయకుడు ప్రస్తుతం మోడీ తప్ప మరొకరే లేరు అనే నమ్మకాన్ని పార్టీ కూడా, ప్రజలు కూడా కలిగి ఉన్నారు. ఇది ఆయన మళ్లీ పదవిలో కొనసాగే అవకాశాన్ని పెంచుతుంది. ఏదేమైనా ఇంకొంత కాలం గడిస్తే కానీ బిజెపి వ్యూహం ఈ విషయంలో ఎలా ఉండబోతుంది అన్న విషయం మీద స్పష్టత రాదు.

## మహిళా యూట్యూబర్ ముసుగులో దేశ ద్రోహం

■ పర్యాటక ప్రాంతాల వార్తా విశేషాలతో అండర్ కవర్ ఆపరేషన్ ■ ట్రావెల్ యూట్యూబర్ గా పేరును ఉగ్రమూకలకు పణంగా పెట్టిన వైనం ■ పరిశోధక సంస్థల విచారణలలో విస్తుగొలిపేలా జ్యోతి మల్హోత్రా పాత్ర ■ అన్ని రకాల ఆధారాలతో జ్యోతిని అరెస్టు చేసిన భద్రతా బలగాలు ■ అధిక ధనం, ఆస్తులు సంపాదించు కొనేందుకు శత్రుదేశానికి సహకారం



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

జ్యోతి మల్హోత్రా పేరు ఇప్పుడు భారతదేశం అంతటా ప్రతిధ్వనిస్తుంది. ఆకర్షణీయ రూపురేఖలతో ,చక్కటి ఉచ్చారణతో , మంచి వాగ్ధాటితో ఎంతటివారినైనా ఇట్టే ఆకర్షించే శక్తి సామర్థ్యాలు గల జ్యోతి మల్హోత్రా, పర్యాటక ప్రాంతాలకు దూసుకెవెళ్లి, వార్తా విశేషాలను కవర్ చేస్తూ వాటిని వీడియోల ద్వారా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ వీక్షకుల మన్ననలు పొందిన ట్రావెల్ యూట్యూబర్ గా పేరు పొందింది. ఆమె ఇప్పుడు అనేక ఆరోపణలతో చిక్కుల్లో పడింది.ద

ఆమె పాకిస్థానీ నెంబరు 1 గూఢచారిణి అని కొందరు అంటున్నారు. ఈ విషయం తెలిసిందే తడవుగా అందరూ దిగ్భ్రాంతికి గురైనారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ సైనిక ఇంటలిజెన్స్ వర్గాల పరిశోధనా సంస్థలు అనేక విషయాలతో పాటు యూట్యూబర్ల కార్యకలాపాలపై కూడా విచారణ చేశాయి. ఈ సందర్భంగా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా దేశ ద్రోహ కుట్రల ఆనువాళ్ళ చరిత్ర బయట పడినట్లు తెలుస్తోంది.

మనదేశంలో బ్రతుకుతూ తన ట్రావెలర్ యుట్యూబర్ వృత్తిలో భాగంగా అనేక ఆకర్షణీయమైన, కీలకమైన ప్రదేశాలను పర్యటిస్తూ, ముఖ్యమైన కట్టడాల వీడియోలు తీసి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ముఖ్య అధికారులతో సంబంధాలు పెట్టుకోని వారితో సంప్రదింపులు జరిపి మన దేశానికి చెందిన కీలక సమాచారం అందించిందని అందులోనూ సైనిక స్థావరాల సమాచారం కూడా ఉందట. ఇందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో లంచం అందుకుంటూ వస్తుందట. ఇప్పుడు ఈ యూట్యూబర్ ను భద్రతా బలగాలు తగిన ఆధారాలతో అరెస్టు చేసింది. ఆమె పై ఇంటరాగేషన్ ఇంకా జరుగుతుంది. ఇంకా సంపూర్ణ సమాచారం వెల్లడి కావాల్సి ఉంది.

ఆమెకు ట్రావెల్ విత్ జో అనే పేరుగల యూట్యూబ్ ఛానల్ ఉంది. ఆమె మొదట్లో హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో సంచ రించింది. తాను హర్యానా, పంజాబీని అని పరిచయం చేసుకుంది. 33 ఏండ్ల ఈ యూట్యూబర్ కు ఇప్పటికే 3 లక్షల 85 వేలకు పైగా ఖాతాదార్లు ఉన్నారు. ఆమె పర్యాటక వీడియోలకు ప్రజాదరణ దక్కింది. ఫలితంగా ఆమెలో తక్కువ సమయంలో అధిక ధనం, ఆస్తులు అంతస్తులు సంపాదించు కోవాలి అనే కోరిక పెరిగింది. దీనితో ఆమె తన వృత్తి ధర్మాన్ని వదిలిపెట్టి దేశంలో కీలక ప్రదేశాలు, కట్టడాలను వీడియోలు తీసి మన శత్రు దేశం పాకిస్తాన్ ఏజెంట్లుకు చేర వేసిందట. ఈ క్రమంలో పలు దేశాలను స్పెషల్ క్లాస్ విమానాల్లో పర్యటించింది. అమెరికా, చైనా పాకిస్థాన్ వంటి పలు దేశాల్లోని విలాసవంతమైన హోటళ్లలో ఉంటూ అక్కడ ఉన్న సీక్రెట్ స్థలాలు పర్యటించింది. ఆమె అందం, చురుకుదనం అన్నింటిని చూసి పాక్ సమాచార అధికారులు ఆమెను తమ ఏజెంటుగా వాడుకున్నారని పోలీసులు తెలిపా రు. ఆమె తెగువ తనం చివరికి ఆమెను ఏజెంటుగా చేసిందని కేసు దర్యాప్తులో ఉన్న ఎస్పి శశాంక్ కుమార్ సావన్ తెలిపారు.

ఆమెకు ఉన్నత స్థాయిలో కనెక్షన్లు లేవని, రహస్య సమాచారం తెలిపే సరైన వనరులు కానీ వ్యక్తుల పరిచయాలు కానీ లేనని పాక్ రహస్య గూఢవార సంస్థల అధికారులకు కూడా తెలుసు. అయితే ఆమెకున్న చొరవతో ఈ దిశలో ఆమెను తమ కీలక పాత్రధారిగా చేసుకోవచ్చునని నిర్ధారించుకుని ఆమెను రంగంలోకి దింపి నట్లు తెలిసింది. పాకిస్థానీ అధికారులను ఏ విధంగా కలిశారనేది కీలక విషయం అయింది. ఆ దిశగా పరిశోధన సాగుతోంది.

ఆపరేషన్ సిందూర్ తరువాత న్యూఢిల్లీలోని పాక్ హై కమిషనర్ కార్యాలయంలో ఆమె పాక్ అధికారి డానిష్ను కలిసింది. అంతకు ముందు ఆమె పలు సార్లు పాకిస్థాన్ కు వెళ్లిరావడం, చివరికి పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా ఆమె అక్కడ ఓ అతిథి గృహంలో మకాం వేసి ఉండటం వంటి విషయాలను ఇప్పుడు మన ఇంటలిజెన్స్ వర్గాలు ఆరాతీస్తున్నాయి. ఆమెకు చెందిన పలు ఫోన్లు,యూట్యాబ్లు, ల్యాప్ ట్యాప్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్ లలో మారు పేర్లతో పాకిస్తాన్ రాయబార కార్యాలయం సిబ్బంది పేర్లు ఉన్నాయట. గత ఏడాది మార్చిలో ఆమె పాకిస్థాన్ కు వెళ్లి వచ్చింది. పైగా పర్యాటకం ముసుగులో ఓ వీడియో వెలువరించింది. అప్పట్లో ఆమె పాకిస్థాన్ పర్యటనలో భాగంగా తీసిన వీడియోలో ఆమె పాకిస్థాన్ ను అదేపనిగా కొనియాడిందని భద్రతా అధికారులు గుర్తించారు. పాకిస్థాన్ లో పర్యటించినప్పుడు. ఆమె 2023లో పది రోజుల పాటు పార్టీలు విందులు వినోదాలతో విలాసవంతంగా గడిపిందిట, అక్కడ ఆమె బస పర్యటనల బాధ్యతను అక్కడి కీలక వ్యక్తి అలీ ఆహావాన్ చూశారని వెల్లడైంది. దేశంలోని పలు ప్రాంతాలు ఢిల్లీ, కోల్ కతా, హైదరాబాద్ లో కూడా ఆమె యూట్యూబర్ గా పర్య టించినట్లు, కొందరు ప్రముఖులతో పరిచ యాలు పెంచుకున్నట్లు వెల్లడైంది.

దేశంలో ఇప్పటికీ దాదాపు డిజన్ కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్థాన్ కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టు బడ్డ వారిలో ట్రావెటర్ యూట్యూబర్ జ్యోతి, ఇత రులు అనేకులు ఇప్పటివరకూ అరెస్టు అయ్యారు. వారిపై ఇంటరాగేషన్ జరుగుతుంది. పాకిస్థాన్ ఇరుగు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర్ లో భాగంగా ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఈ పాకిస్తాన్ ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్ నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు, యుపి నుంచి ఒక్కరు ఇప్పటి వరకు పట్టుబడ్డారు. అన్వేషణ కొనసాగుతుంది. అనేక రహస్య సమాచారం వెల్లడి కావల్సి ఉంది.

## నంబర్ వన్ అల్ రౌండర్ రవీంద్ర జడేజా!

వరుసగా నాలుగో ఏడాది కూడా అంతర్జాతీయ క్రికెట్ మండలి ( ఐసీసీ ) వరల్డ్ ర్యాంకింగ్స్ లో నంబర్ వన్ అల్ రౌండర్ గా నిలిచి టెస్టుల్లో తన కంటూ ఒక ప్రత్యేక చరిత్రను సృష్టించుకున్నారు ఈ భారత క్రికెట్ అల్ రౌండర్ రవీంద్ర జడేజా. ఈ క్రమంలో ఏకంగా 1511 రోజులుగా నంబర్ వన్ స్థానంలో నిలిచిన తొలి ఆటగాడిగా, అల్ రౌండర్ గా ఒక అపురూప,అరుదైన రికార్డును తన పేర లిఖించుకున్నాడు రవీంద్ర జడేజా. ఇందులో భాగంగా ఈ మధ్యే ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్ లో రవీంద్ర జడేజా 400 పాయింట్ లతో అగ్రస్థానంలో కొనసాగుతుండటం,తర్వాత బంగ్లాదేశ్ కు చెందిన మెహాదీ హాసన్ మిరాజ్ 327 పాయింట్ లతో రెండో స్థానం,దక్షిణాఫ్రికా ప్లేయర్ మార్కో యాన్సేన్ 294 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. అంతేగాకుండా రవీంద్ర జడేజా తన 13 ఏళ్ల విలువైన కెరీర్ లో భారత్ సాధించిన పలు చిరస్మరణీయమైన విజయాల్లో తన వంతుగా ఓ కీలక పాత్ర పోషించాడు స్టార్ అల్ రౌండర్. ఇక జడేజా టెస్టు మ్యాచుల్లో గణా%శీ%కాల విషయానికి వస్తే రవీంద్ర జడేజా భారత జట్టు తరపున 80 టెస్టులు ఆడి 34.74 సగటుతో 3,370 పరుగులు సాధించడం,అందులో 4 సెంచరీలు,22 అర్ధ సెంచరీలు సైతం ఉండటం,అదే విధంగా 24.14 సగటుతో 323 వికెట్లు సైతం పడగొట్టడాన్ని బట్టి ఏ స్థాయిలో అటు బ్యాటింగ్,ఇటు బౌలింగ్ రంగాల్లో ఈ స్టార్ అల్ రౌండర్ రవీంద్ర జడేజా రాణించాడో మనం ఇట్టే ఊహించవచ్చు.

ఏదిఏమైన గత నాలుగేళ్లుగా ప్రపంచ క్రికెట్ వరల్డ్ ర్యాంకింగ్స్ లో ఇప్పటివరకు రవీంద్ర జడేజాకు ఎవ్వరూ కూడా ఎదురు నిలిచేవారు లేకపోవడం ఒక గొప్ప విశేషమే మరీ. అంతేకాదు భారతజట్టు తరపున టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో కుంబ్లే ( 619),అశ్విన్ ( 537),కపిల్ దేవ్ ( 434),హర్భజన్ సింగ్ ( 417) తర్వాత ఐదో స్థానంలో ఈ అసలు సిసలు అల్ రౌండర్ జడేజా నిలువడం భారత క్రికెట్ కు సంబంధించి ఎంతైనా గర్వకారణమైన విషయం. ఏమైనా ప్రపంచ క్రికెట్ లో టీం ఇండియా తరపున ఈ స్థాయిలో రవీంద్ర జడేజా అమోఘంగా రాణించడం ఎంతైనా హర్షణీయం,అభినందనీయం. అన్నింటికి మించి ముున్ముందు సైతం మన భారత జట్టు అల్ రౌండర్ రవీంద్ర జడేజా అటు బ్యాటింగ్,ఇటు బౌలింగ్ లో మరింతగా రాణించి టీం ఇండియా మరిన్ని గొప్ప విజయాలు అపాధించి పెట్టాలని అశేష కోట్లాది మంది భారత క్రికెట్ అభిమానులం అయిన మనమంతా మనసా,వాచ,కర్మణ కోరుకుందాం. హ్యాట్సాఫ్ టూ రవీంద్ర జడేజా! జయ జయహో టీం ఇండియా!

– బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660

# పబ్లిసిటీ కోసం పోస్టులా?

## ప్రొఫెసర్ ఆపరేషన్ సిందూర్ పోస్ట్ పై సుప్రీం

## పోస్టును ఉద్దేశిస్తూ మందలించిన ధర్మాసనం

దిల్లీ: హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో ఆయన పెట్టిన పోస్టును ఉద్దేశిస్తూ న్యాయస్థానం మందలించింది. పబ్లిసిటీ పొందేందుకు ఇలాంటి చర్యలు ఎందుకంటూ ప్రశ్నించింది.

తనకు బెయిల్ మంజూరుచేసి విచారణ నిలిపివేయాలని ఇటీవల అలీఖాన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటేశ్వర్సింగ్లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈసందర్భంగా అలీఖాన్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. తన క్లయింట్ ఆ పోస్టులో నేరపూరిత ఉద్దేశంతో చేసిన వ్యాఖ్యలు ఏమున్నాయ్ అని వాదించారు ఆయన వాదనపై స్పందిస్తూ జస్టిస్ కాంత్ మాట్లాడారు. "అసలు ఏం జరుగుతోందో మీరు తెలుసుకోండి. భావ వ్యక్తీకరణ చేసే హక్కు ఉంటుంది. కానీ, ఆ విషయం గురించి మాట్లాడే సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. భారత్కు స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి అందరూ హక్కుల గురించి మాట్లాడుతున్నారు. కానీ, బాధ్యతల గురించి ప్రస్తావించడం లేదు. భావ వ్యక్తీకరణ చేసే హక్కు కచ్చితంగా ఉంటుంది. కానీ, వీటన్నింటి గురించి మాట్లాడే సమయం ఇదేనా..? కొందరు రాక్షసులు వచ్చి భారత్పై దాడి చేశారు. ఇప్పుడు మనమంతా ఐక్యంగా ఉండాలి. ఇలాంటి సమయంలో పబ్లిసిటీ పొందేందుకు ప్రయత్నాలు ఎందుకు..?"అని మందలించారు.



# నేడు అమృత్ స్టేషన్లు జాతికి అంకితం

### వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా 103 స్టేషన్లను ఆరంభించనున్న ప్రధాని మోడీ - ప్రాంతీయ నిర్మాణ శైలులతో పాటు ప్రయాణీకులకు అత్యాధునిక సౌకర్యాలు - మొత్తం రూ.1,100 కోట్లకు పైగా ఖర్చు చేసిన కేంద్ర ప్రభుత్వం - దేశవ్యాప్తంగా 1,300 కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకరించేలా విస్తృత ప్రయత్నం

న్యూఢిల్లీః ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 22, గురువారం రాజస్థాన్లోని బికనీర్లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కొత్తగా అభివృద్ధి చేసిన 103 అమృత్ స్టేషన్లను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభిస్తారు. 18 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలోని 86 జిల్లాల్లో విస్తరించి ఉన్న ఈ 103 స్టేషన్ల పునరాభివృద్ధిని అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మొత్తం రూ.1,100 కోట్లకు పైగా ఖర్చుతో చేపట్టారు. ప్రాంతీయ నిర్మాణ శైలులను అత్యాధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో అనుసంధానించడం ద్వారా 1,300 కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకరించే విస్తృత దేశవ్యాప్తంగా ప్రయత్నంలో ఈ చొరవ తీసుకుంది కేంద్ర పూ్రభుత్వం

అప్గ్రేడ్ చేసిన అమృత్ స్టేషన్లు సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ మెరుగైన సౌకర్యాలు, దివ్యాంగులకు మెరుగైన ప్రాప్యత మరియు స్థిరమైన మౌలిక సదుపాయాలను అందించడానికి రూపొందించబడ్డాయి.

ఈ విసయమై ప్రధాని మోడీ తన ట్విటర్ లో స్పందిస్తూ మే 22వ తేదీ భారతదేశ రైల్వే మౌలిక సదుపాయాలకు ఒక మైలురాయి రోజు. అమృత్ స్టేషన్లు సౌకర్యం, కనెక్టివిటీని పెంచుతాయి మరియు మన అద్భుతమైన సంస్కృతిని జరుపుకుంటాయి!" అన్నారు. ఈ పథకం యొక్క ముఖ్య మైన అంశం స్టేషన్ రూపకల్పనలో స్థానిక సంస్కృతి, వారసత్వం మరియు వాస్తుశిల్పాన్ని చేర్చడం. ఉదాహరణకు, అహ్మదాబాద్ స్టేషన్ మోధేరా సూర్య దేవాలయం నుండి ప్రేరణ పొందుతుంది,



ద్వారకా స్టేషన్ ద్వారకాధీష్ ఆలయం నుండి ప్రేరణ పొందుతుంది. అదేవిధంగా, ఒడిశాలోని బాలేశ్వర్ స్టేషన్ భగవాన్ జగన్నాథ ఆలయం యొక్క ఇతివృత్తాన్ని ప్రతిబింబిస్తుంది మరియు తమిళనాడులోని కుంభకోణం స్టేషన్ చోళ నిర్మాణాన్ని ప్రదర్శిస్తుంది. అని వివరించారు.

# మనీ లాండరింగ్ జరిగింది

### నేషనల్ హెరాల్డ్ కేసు లో 142 కోట్లు లబ్ధి పొందారు

### సోనియా, రాహుల్ పై ఈడీ ఆరోపణ లు

దిల్లీ: నేషనల్ హెరాల్డ్కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ , రాహుల్ గాంధీ పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. ఈ నేరంలో వారు రూ.142 కోట్లు లబ్ధి పొందారని ఆరోపించింది. నేరపూరిత ఆర్జనతో మనీలాండరింగ్కు పాల్పడ్డారని, తర్వాత కూడా వారు అదే పంథాను కొనసాగించారని పేర్కొంది. బుధవారం దిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో భాగంగా ఈడీ ఈ వాదనను వినిపించింది.



నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది.

ఇందులోభాగంగా నోటీసులు జారీ చేసింది. ఆయా ఆస్తుల్లో ఉన్నవారు ఖాళీ చేయాలని పేర్కొంది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని తెలిపింది. అక్రమ చెలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకొనే ప్రక్రియ చేస్తున్నామని తెలిపింది. ఆస్తులు ఉన్న ప్రాంతాల్లో (దిల్లీ, ముంబయి, లఖ్నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.

ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ .. అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ జరిగింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### మొత్తం 28మంది మావోయిస్టులు హతం!- మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి!

రాయ్పూర్ : ఛత్తీస్గఢ్ లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నారాయణపూర్ జిల్లాలోని అబూజ్ మడ్లో భద్రతా దళాలతో జరిగిన భారీ ఎన్ కౌంటర్లో 28 మంది మావోయిస్టులు మృతి చెందారు. పలువురు మావోయిస్టులకు గాయాలైనట్లు తెలుస్తోంది. పోలీసుల ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత, నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించినట్లు ప్రచారం జరుగుతోంది.

**పోలీసు సహాయకుడు మృతి**

మాఢ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ డిఆర్జి బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులు తారసపడి కాల్పులు జరపడం వల్ల భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎన్ కౌంటర్ లో 28 మంది మవోయిస్టులు మరణించినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు ఒకరు మృతి చెందినట్లు చత్తీస్గఢ్ హొంమంత్రి విజయ్ వర్మ తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన జవానుకు ప్రాణాపాయం లేదని వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరుగుతున్నట్లు సమచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**మవోయిస్టు అగ్రనేత మృతి!**

ఈ ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించినట్లు ప్రచారం జరుగుతోంది. బసవరాజు ఉన్నారన్న సమాచారంతో మాఢ్ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు ఉందని పోలీసులు తెలిపారు.

గణపతి రాజీనామాతో పార్టీకి సుప్రీం కమాండర్ బాధ్యతలను నంబాల కేశవరావు నిర్వహించారు. నంబాల కేశవరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేట. తూర్పు గోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో పనిచేశారు. పీపుల్స్వార్ వ్యవస్థాపకుల్లో నంబాల కేశవరావు ఒకరు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా నంబాల కేశవరావు పనిచేశారు.

**మాస్టర్ మైండ్ నాంబాల కేశవరావు**

వరంగల్ ఆర్ఈసీలో నంబాల కేశవరావు ఇంజినీరింగ్ చదివారు. ఆయన తండ్రి ఉపాధ్యాయుడు. 1984లో ఎంటెక్ చదువుతూ పీపుల్స్ వార్ సిద్ధాంతల పట్ల నంబాల కేశవరావు



ఆకర్షితులయ్యారు. గెరిల్లా యుద్ధం, ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో మావోయిస్టు పార్టీకి మూలస్తంభంగా ఉన్నారు. 1987లో బస్తర్ అడవుల్లో మాజీ ఎల్టీటీఈ, మాజీ సైనికుల వద్ద శిక్షణ తీసుకున్నారు. 2018 నవంబర్లో గణపతి రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంబాల బాధ్యతలు చేపట్టారు. 2010లో ఛత్తీస్గఢ్లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతి ఘటనకు నంబాల కేశవరాలు సూత్రధారిగా ఉన్నారు.

# "అవును.. పాకిస్థాన్ కోసం పని చేశా"

### నేరాన్ని అంగీకరించిన జ్యోతి మల్హోత్రా

### పాకిస్థాన్ కు స్పై ఏజెంట్ గా పని చేస్తూ దొరికిన యూట్యూబర్

### విచారణ అధికారులు ఎదుట నేరాన్ని అంగీకరించినట్లు సమాచారం

న్యూఢిల్లీః పాకిస్థాన్కు స్పై ఏజెంట్గా పని చేస్తూ దొరికిన హర్యానా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా నిజం ఒప్పుకుంది. తాను పాకిస్థాన్ గూఢచారిని అని ఆమె అంగీకరించింది. విచారణ అధికారులు ఎదుట నేరాన్ని అంగీకరించినట్లు సమాచారం. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ కోసం పని చేసినట్లు జ్యోతి తెలిపినట్లు తెలుస్తోంది. ఐఎస్ఐ అధికారులను పలు మార్లు కలవడంతో పాటు వాళ్లు అడిగిన సమాచారన్ని చేరవేసినట్లుగా విచారణ సమయంలో ఆమె అంగీకరించింది. దీని కోసం ఐఎస్ఐ ఏజెంట్లతో రహస్యంగా చాట్ చేసినట్లు జ్యోతి వివరించినట్లు తెలుస్తోంది. మరోవైపు%ో% పాక్ హైకమిషన్ ఉద్యోగి డానిష్ వీసా విభాగంలో పని చేసేవాడు. పంజాబ్లోని



మలేర్కోట్లా ప్రాంతానికి చెందిన గజాల అనే యువతిని కూడా హనీట్రాప్లోకి లాగి.. గూఢచర్యానికి వాడుకొన్నట్లు తెలుస్తోంది. ఆమె తన కుటుంబంలోని వారికి వీసాల కోసం ఫిబ్రవరి 2వ తేదీన పాక్ హైకమిషన్కు వెళ్లింది. ఆ మర్నాడు వారి వీసాలు ఎప్పుడు వస్తాయో తెలుసుకొనేందుకు గజాలా ఆంటీ నస్రీన్ బానో హైకమిషన్కు వెళ్లింది. నాడు గజాలా వీసా మినహా అందరివి ఓకే అయినట్లు వెల్లడించారు. అదేనెల 27వ తేదీన హైకమిషన్లో వీసా ఆఫీసర్ అంటూ డానిష్ నుంచి గజాలకు మెసేజ్ వచ్చింది. నాటినుంచి ఇద్దరి పరిచయం పెరిగింది. మరో ఫోన్ నెంబర్ నుంచి టెలిగ్రామ్ యాప్ వాడాలని ఆమెకు సూచించాడు. చివరికి ఏప్రిల్లో డానిష్ సాయంతో ఆమె పాక్ వీసా పొందింది. ఆ తర్వాత అతడికి పెళ్లైనట్లు ఆమె గుర్తించింది. మరోవైపు డానిష్ ఆమెను మెల్లగా గూఢచర్యానికి వాడుకోవడం మొదలుపెట్టాడు.

# మేం ఉగ్రవాదానికి చికిత్స చేస్తున్నాం

### ఆపరేషన్ సిందూర్ లో భారత దళాలు న సర్జన్లలా వ్యవహరించారు

### కేఎన్ మెమోరియల్ హాస్పిటల్ 25వ వార్షికోత్సవం లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

లక్నో : ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సాయుధ దళాలు నైపుణ్యం కలిగిన సర్జన్లలా కచ్చితత్వంతో పనిచేశాయని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. సరిహద్దు వెంబడి ఉగ్రవాద మూలాలను కచ్చితత్వం, క్రమశిక్షణతో లక్ష్యంగా చేసుకున్నాయని చెప్పారు. ఈ మేరకు లఖ్నవూలోని కేఎన్ వె-ఎమోరియల్ హాస్పిటల్ 25వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు.

"సాయుధ దళాలు నిపుణులైన వైద్యులు లేదా సర్జన్లలా వ్యవహరించాయి. ఒక సర్జన్ తన పరికరాలను వ్యాధి ఉన్న చోట కచ్చితత్వంతో ఉపయోగిస్తారు. భారత దళాలు ఉగ్రవాద మూలాలపై అదే విధంగా దాడి చేశాయి. ఇద్దరూ దేశానికి కీలకమైన మార్గాల్లో సేవ చేస్తారు. ఒకరు ఆరోగ్యాన్ని కాపాడతారు. మరకొరు జాతీయ భద్రతను కాపాడతారు. ఇద్దరూ కఠినమైన శిక్షణ పొందుతారు, తీవ్రమైన ఒత్తిడిలో పనిచేస్తారు. అత్యవసర సమయాల్లో వేగంగా, కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారు." అని రాజ్నాథ్ సింగ్ అన్నారు

"పాకిస్థాన్ ఓటమిని అంగీకరించలేదు. భారత గడ్డపై ప్రతీకార దాడులకు ప్రయత్నించింది. పౌరులను, ప్రార్థనా స్థలాలు, దేవాలయాలు, గురుద్వారాలు, చర్చిలను లక్ష్యంగా చేసుకుంది. కానీ మన దళాలు తగిన సమాధానం ఇచ్చాయి. దాడుల సమయంలో భారత్ ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టింది. పౌర ప్రాంతాలకు ఎటువంటి హాని జరగకుండా చూసుకోవడానికి జాగ్రత్తలు తీసుకుంది. నేరస్థులను శిక్షించేటప్పుడు, అమాయకుల ప్రాణాలకు ఎటువంటి హాని జరగకుండా మన సైనికులు చూసుకున్నారు" అని రాజ్నాథ్ తెలిపారు.

**ఆపరేషన్ సిందూర్ విజయం దానికి నిదర్శనం**

గత నెలలో ఈ కార్యక్రమానికి ఆహ్వానాన్ని అంగీకరించినప్పుడు, ఇటీవల నెలకొన్న ఉద్రిక్తతల పరిస్థితి కారణంగా తాను హాజరు కాగలనా లేదా అని అనుకున్నట్లు రాజ్నాథ్ తెలిపారు. కానీ ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా ముగిసిన తర్వాత సాయుధ దళాలకు, ప్రజల స్ఫూర్తికి కృతజ్ఞతలు తెలియజేయడానికి వచ్చానని తెలిపారు. "మీరు (వైద్యులు) రోగులకు చికిత్స చేస్తారు, కానీ మేం రక్షణ మంత్రిత్వ శాఖలో ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో, ఉగ్రవాదం అనే వ్యాధికి నిర్మూలన చేస్తున్నాం. ఆపరేషన్ సిందూర్ విజయం ఆ సంకల్పానికి నిదర్శనం" అని ఆయన అన్నారు.

**ఆ అవసరం ఉంది!**

"భారతదేశంలో 10 కోట్లకు పైగా ప్రజలు మధుమేహంతో



బాధపడుతున్నారు. 14 కోట్ల మంది ప్రజలు మధుమేహం అంచున ఉన్నారు. మన జీవనశైలిని నియంత్రించుకోవాల్సిన అవసరాన్ని మనం అర్థం చేసుకోవాలి. సమతుల్య జీవనశైలిని అవలంబించడం ద్వారా మనం పోరాడగల అనేక వ్యాధులు ఉన్నాయి. వైద్యులు ఆ పని చేయగలరు" అని రాజ్నాథ్ తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ మంచి జీవనశైలిని అవలంబించాలని చెప్పారు.

ఆయుష్మాన్ పథకంతో 80 కోట్లకు మందికి పైగా ప్రయోజనం పొందారని రాజ్నాథ్ తెలిపారు. "ఆ పథకం కారణంగా ప్రజలు తమ జేబుల్లో నుంచి చికిత్స కోసం చేసే పెట్టే ఖర్చు నేడు 62 శాతం నుంచి 38 శాతానికి తగ్గింది. 2014కి ముందు, దేశంలో కేవలం 387 వైద్య కళాశాలలు ఉండేవి, 2024 నాటికి అవి 780కి పెరిగాయి. రాష్ట్రంలో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అద్భుతమైన కృషి చేసింది" అంటూ రాజ్నాథ్ ప్రశంసించారు.

# సెలవుల్లో పనిచేయడానికి లాయర్లు ఇష్టపడటం లేదు

### సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

దిల్లీ: కోర్టుల్లో కేసులు పేరుకుపోతున్న అంశంపై భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. లాయర్లు సెలవు దినాల్లో పని చేయడానికి ఇష్టపడటం లేదన్నారు. వేసవి సెలవుల అనంతరం తన కేసును విచారించాలని ఓ న్యాయవాది కోరారు. సీజేఐ జస్టిస్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్తో కూడిన ధర్మాసనానికి ఆ అభ్యర్థన ఆగ్రహం తెప్పించింది. "న్యాయమూర్తులు సెలవుల్లో పనిచేస్తున్నారు. అయినా సరే పెండింగ్ కేసుల విషయంలో మమ్మల్ని నిందిస్తున్నారు. కానీ, సెలవుల్లో పనిచేయడానికి ఇష్టపడనిది న్యాయవాదులే" అని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు.



# నక్సలిజంపై పోరాటంలో ఘన విజయం

### భద్రతా దళాల విజయం పట్ల గర్వంగా ఉంది

### ఛత్తీస్గఢ్ ఎన్కౌంటర్పై స్పందించిన ప్రధాని మోడీ

### 2026లోపు నక్సలిజాన్ని పూర్తిగా అణచి వేస్తామన్న అమిత్ షా



దిల్లీ: ఛత్తీస్గఢ్ లోని నారాయణపూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్కౌం టర్పై ప్రధాని నరేంద్రమోదీ తాజాగా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆపరేష న్లో పాల్గొన్న భద్రతా బలగాలను ప్రశంసించారు. "మీ అద్భుత విజ యాన్ని చూసి గర్విస్తున్నా. మావో యిజం ముప్పును నిర్మూలించి.. ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని కేంద్రహోం మంత్రి అమిత్ షా చేసిన పోస్టును మోదీ రీపోస్టు చేశారు.

అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఈ ఘటనపై స్పందించా రు. ఎన్కౌంటర్లో నంబాల కేశవ రావు మృతి చెందాడంటూ అమిత్ షా ట్వీట్ చేశారు. మావోలపై మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్య దర్శి స్థాయి నేత చనిపోవడం ఇదే ప్రథమమన్నారు. ఎన్కౌంటర్లో 27 మంది మావోయిస్టుల మృతి చెం దా రని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్విట్టర్లో తెలియజేశారు. మావో యిస్టులను హతమార్చిన మన ధైర్య వంతులైన భద్రతా దళాలు , ఏజెన్సీ లను అభినందిస్తున్నాను. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత 54 మంది నక్సలైట్లను అరెస్టు, 84 మంది నక్సలైట్లు లొంగిపోయారని తెలియజేయడం సంతోషంగా ఉంది. మార్చి 31, 2026లోపు నక్సలిజాన్ని నిర్మూలిం చాలని మోదీ ప్రభుత్వం సంకల్పించింది అంటూ అమిత్ షా ట్వీట్ చేశారు.

# యుద్ధభూమిలో పుతిన్ పర్యటన..!

### ఇటీవల మాస్కో దళాలు స్వాధీనం చేసుకొన్న కస్క్ప్రాంతం

### అణుకేంద్రాన్ని ఆయన సందర్శించినట్లు సమాచారం

కస్క్ : కస్క్ ప్రాంతాన్ని ఉక్రెయిన్ బలగాల నుంచి తిరిగి స్వాధీనం చేసుకొన్నాక తొలిసారి రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించారు. అక్కడి కుర్చాటోవ్ నగరంలోని మున్సిపల్ అధికారులతో ఆయన చర్చలు జరిపారు. అనంతరం కస్కోని అణుకేంద్రాన్ని ఆయన సందర్శించినట్లు టాస్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. దీనికి సంబంధించిన వీడియోలను కూడా పోస్టు చేసింది. మరోవైపు ఇక్కడ సరిహద్దులు దాటి వచ్చేందుకు ఉక్రెయిన్ దళాలు ఇంకా ప్రయత్నిస్తున్నట్లు మరో రష్యా న్యూస్ ఏజెన్సీ ఆర్ఐఏ నొవొస్టి వెల్లడించింది. కస్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ దళాలు పాతిన మందుపాతరలను తొలగించేందుకు అదనపు దళాలను మోహరించాలని పుతిన్ ఆదేశాలు జారీ చేశారు.

దీంతోపాటు నిర్మాణంలో ఉన్న కస్క్ న్యూక్లియర్ ప్లాంట్-2ను కూడా ఆయన సందర్శించారు. అక్కడ వాలెంటీర్లతో ఆయన సమావేశం అయ్యారు. ఉక్రెయిన్ ఆక్రమణ తర్వాత ఇళ్లు వదలి వెళ్లిపోయిన వారికి నెలవారీ చెల్లింపులు చేసే అంశాన్ని అక్కడి గవర్నర్ అలెగ్జాండర్ ఖినెస్టైన్తో చర్చించారు.

గతేడాది ఆగస్టులో ఉక్రెయిన్ బలగాలు హఠాత్తుగా ఈ ప్రదేశాన్ని ఆక్రమించిన విషయం తెలిసిందే. రెండో ప్రపంచయుద్ధం తర్వాత రష్యా భూభాగాన్ని ఎవరైనా ఆక్రమించుకోవడం అదే తొలిసారి. నాటినుంచి ఉత్తర కొరియా దళాల సహాయం తీసుకోవాలని రష్యా నిర్ణయించింది. మరోవైపు కీవ్ దీనిపై పట్టు సాధించి చర్చల్లో బేరసారాలకు వాడుకోవాలని భావించింది. కానీ, రష్యా-ఉత్తరకొరియా బలగాల దెబ్బకు ఉక్రెయిన్ సేనలు వెనక్కి తగ్గక తప్పలేదు.

ఉక్రెయిన్తో కాల్పుల విరమణకు సంబంధించి రష్యా అధ్యక్షుడు పుతిన్తో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మంగళవారం ఫోన్లో మాట్లాడారు. మాస్కో కాల్పుల విరమణ చర్చలను తాము త్వరలో ప్రారంభించనున్నామని ట్రంప్ ఆ తర్వాత తెలిపారు. ఉక్రెయిన్తో యుద్ధానికి ముగింపు పలికేందుకు సిద్ధంగా ఉన్నామని పుతిన్ తెలిపినట్లు పేర్కొన్నారు. శాంతియుత ఒప్పందానికి తాము అనుకూలమని, రాజీ అంశాలు.. ఉభయ కుశలోపరిగా ఉండాలని పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం కుదరకపోవడంతో అసహనంగా ఉన్న ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగారు. తొలుత పుతిన్తో ఆయన రెండు గంటలకు పైగా ఫోన్లో చర్చించారు. ఈనేపథ్యంలో తాము తిరిగి స్వాధీనం చేసుకొన్న కస్కో పుతిన్ పర్యటించడం గమనార్హం





# హాస్టళ్లను మూసేస్తారా?

● గిరిజనుల సంక్షేమం ఇదేనా? ● గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ బిల్లులను ఎందుకు తిరస్కరిస్తున్నట్లు.. ● హాస్టల్ బిల్లు వెంటనే మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఒక సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల ఎస్సీ/ బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో పెండింగ్ మెస్ బిల్లులు మంజూరు చేశారు. కానీ ఎస్టీ హాస్టల్లో మెస్ బిల్లులు తిరస్కరించారు. పెండింగ్‌లో పెడితే ఇంకొక నెల రోజులైనా మంజూరవు తాయనే నమ్మకం ఉంటుంది. కానీ చిల్లులు టోకెన్లు తిరస్కరిస్తే ఇంకో సంవత్సరం వరకు మంజూరయ్యే అవకాశం లేదు. దీని మూలంగా హాస్టల్స్ నిర్వహించే అవకాశం లేదు. హాస్టళ్ళు మూసివేసే పరిస్థితి ఏర్పడు తుంది. గిరిజన విద్యార్థిల చదువు ఆగిపోతుంది. ఈ రోజు గిరిజన విద్యార్థు లు బి.సి భవన్ కు వచ్చి హాస్టళ్ళు మూసివేయకుండా చూడాలని కృష్ణయ్యకు విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ గిరిజన అమ్మాయిలకు మరో 10 హాస్టల్ మంజూరు చేయాలి. చదువు మనుకుంటున్నారు. అందుకే నగరంలో మరో 10 హాస్టళ్ళు మంజూరు చేయాలి. ఇంజనీరింగ్, డిగ్రీ, పి.జి కోర్సులు చదివే అమ్మాయిలకు గిరిజన హాస్టళ్ళలలో సీట్లు దొరకక చదువు మనుకుంటు న్నారు. గిరిజన అమ్మాయిలను ఉన్నత చదువులు చదవడానికి పోత్సహించ వల్సిన అవసరం యుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిడిలో చాలా డిమాండ్ యుంది. వీరిని ఉన్నత చదువులు చదవడానికి మరో 10 బాలుర, 10 బాలికల హాస్టళ్ళు మంజూరు చేయాలని కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాజీవ్ గాంధీ హయాంలో దేశం బలోపేతం

● ఆర్థిక సరళీకృత విధానాలతో బలమైన ఆర్థిక దేశంగా నిలబెట్టిన నేత
● యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి.. ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించిన ఘనత
● పహల్గామ్ ఘటన నేపథ్యంలో నాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశం యావత్తు గుర్తు చేసుకుంది
● రాజీవ్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రాజీవ్ స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఆర్థిక సరళీకృత విధానాలతో దేశాన్ని బలమైన ఆర్థిక దేశంగా నిలబెట్టారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారు. పహల్గామ్ ఘటన నేపథ్యంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశంలో ప్రతీ ఒక్కరు గుర్తు తెచ్చుకున్నారు. తీవ్రవాదుల ముసుగులో దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్ కు గట్టి గుణపాఠం చెప్పారు. మా దేశాన్ని మేం రక్షించుకోగలుగుతాం.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఇందిరమ్మ ఆనాడే స్పష్టం చేశారు. కానీ ప్రస్తుతం పహల్గామ్ ఘటనలో పాకిస్థాన్ కు బుద్ధి చెప్పడంలో ప్రధాని వెనకడుగు వేశారు. ట్రంప్ చెబితే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిది. రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా బీజేపీ నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు కేంద్ర మంత్రిగా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారు. మేం బయటకు వచ్చి కేంద్రానికి అండగా ఉన్నామని ప్రకటించి మద్దతు తెలిపాం. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి ఇవాళ రాహుల్ గాంధీ ని విమర్శిస్తున్నారు. తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే కిషన్ రెడ్డి రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తున్నారు. సెక్రటేరియట్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ పార్టీది. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతాం.. అది మా బాధ్యత. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు మేం కట్టుబడి పనిచేస్తాం అని సీఎం స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో భారీ వర్షాలు... అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశం

హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ఆదేశించారు.

## రాజీవ్ వల్లే దేశంలో సాంకేతిక విప్లవం

● ఇందిరా గాంధీ గరీబీ హటావో, పీవీ ఆర్థిక విప్లవం
● నెహ్రూ గారి పంచవర్ష ప్రణాళిక ● రాజీవ్ గాంధీ వర్ధంతి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః దేశానికి సాంకేతిక విప్లవాన్ని అందించిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కిందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారుఏ. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్. రాజీవ్ గాంధీ ఈ దేశానికి 21 వ శతాబ్దాలంలోకి సాంకేతిక విప్లవానికి తీసుకొచ్చారు..వారి చొరవతోనే మనం ఈరోజు టెక్నాలజీ వాడుతున్నాం ఇందిరా గాంధీ గరిభి హటావో , పీవీ నరసింహారావు ఆర్థిక విప్లవం , రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం, నెహ్రూ గారి పంచవర్ష ప్రణాళికల మననం చేసుకుంటున్నాం వారు తెచ్చిన సాంకేతిక విప్లవం,18 సంవత్సరాలకే ఓటు హక్కు ,పంచాయతీ రాజ్ చట్టం ,ఢిల్లీ నుండి గల్లి దాకా జవహర్ రోజఘర్ పథకాన్ని తెచ్చారు. ఈరోజు వారి వర్ధంతి సందర్భంగా వారి సేవలు గుర్తు చేసుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిస్తున్నఅని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# పేదరిక నిర్మూలనకై ఎంతో కృషి

● సమసమాజ స్థాపనకు ఎంతో కృషి చేసిన గొప్ప నేత ● దేశంలో సాంకేతిక విప్లవం ప్రారంభమైంది రాజీవ్ హయాంలోనే
● కంప్యూటర్ల వినియోగానికి ఊతమిచ్చిన నాయకుడు ● రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః దేశంలో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుందని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని పురస్కరించుకుని 2025 మే 21న మంత్రి సీతక్క ఘనంగా నివాళులర్పించారు. ప్రజాభవన్ లోని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఐరన్ లేడీ ఇందిరా గాంధీ తనయుడు రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశంలో పేదరికాన్ని నిర్మూలించి, సమసమాజ స్థాపనకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాజీవ్ గాంధీ దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని, పేదల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వెనకబడిన, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన నిరంతరం ఆలోచించారని ఆమె గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ హయాంలోనే దేశంలో సాంకేతిక విప్లవం ప్రారంభమైందని, కంప్యూటర్ల వినియోగానికి ఆయన ఊతమిచ్చారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని మంత్రి సీతక్క ఈ సందర్భంగా గుర్తుచేశారు. ముఖ్యంగా 'యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్' వంటి కార్యక్రమాలను అభివృద్ధి చేస్తూ యువత భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని ఆమె అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని సీతక్క పునరుద్ఘాటించారు. ఈ కార్య క్రమంలో ఆలేరు ఎమ్మెల్లే బీర్ల ఐలయ్య యాదవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్తో పాటు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన సంస్థ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

బంజారాహిల్స్‌ని కొమురం భీం ఆదివాసి భవన్లో ప్రభుత్వ గిరిజన సంస్థల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. ఘన స్వాగతం పలికిన గురుకుల సొసైటీ అధ్యాపకులు విద్యార్థులు. టెన్త్, ఇంటర్, ఎంసెట్, జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గిరిజన గురుకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన మంత్రి సీతక్క. ఈ సందర్భంగా ఆదివాసి పవన్ ప్రాంగణంలో ప్రతిష్టించిన సమ్మక్క సారాలమ్మ గద్దెలను దర్శించుకుని ఆదివాసి వీరుడు కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మంత్రి.

ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క వెంట ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, గిరిజన ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, ఎమ్మెల్యే బొజ్జు పటేల్, గిరిజన శాఖ కార్యదర్శి శరత్, గిరిజన గురుకుల సొసైటీ సెక్రటరీ సీతాలక్ష్మి పాల్గొన్నారు. అలాగే విద్యార్థులచే కోయ, ఆదివాసి గిరిజన సాంప్రదాయ నృత్యాలు తిలకించిన మంత్రి సీతక్క.

ఈ సందర్భంగా మంత్రి సీతక్కమాట్లాడుతూ చదువులో సత్తా చాటిన గిరిజన విద్యార్థులకు, గిరిజన విద్యా సంస్థల సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఇతర విద్యార్థుల కన్న గిరిజన విద్యా సంస్థల విద్యార్థులకు మంచి మార్కులు వచ్చేలా పనిచేసిన టీచర్లకు శుభాకాంక్షలు. ప్రతి ఒక్కరి జీవితంలో చదువు ఎంతో కీలక మైనది ట్రైబల్ ఏరియాల్లో చదువు లేకపోవడంతో మనల్ని చిన్న చూపు చూసారు. మనల్ని అక్షరానికి దూరం చేసి అనాగరికులనీ ముద్ర వేశారు. ఇవుడు పరిస్థితి మారింది

ఇవుడు ప్రైవేట్ విద్యార్థులు తో గిరిజన ఆదివాసి విద్యార్థులు పోటీ పడుతున్నారు. ఎస్టీలు అధికంగా ఉన్న ములుగు ఆసిఫాబాద్ మహబూబాబాద్ జిల్లాలు టెన్త్ ఇంటర్ ఫలితాల్లో మొదటి స్థానాల్లో నిలిచాయి. విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. 8 ఏళ్ల తర్వాత డైట్ ఛార్జీలు, పదహారేళ్ల తర్వాత కాస్మొటిక్ ఛార్జీలు పెంచారు. ఎస్టి విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. అందుకే గిరిజన విద్యా సంస్థల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుతోంది. నిరక్షరాస్యత దశ నుంచి అక్షరాస్యత దశ దాటుకొని ఇప్పుడు రాష్ట్రానికి టాపర్స్ గా మారే దశకు చేరుకున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోత్సాహకము, గురుకుల విద్యాసంస్థల సిబ్బంది సహకారంతో గిరిజన విద్యా సంస్థలు మంచి ఉతీర్ణత సాధించాయి. ఇతర విద్యాసంస్థలకన్నా, రాష్ట్ర సగటు కన్నా ఎక్కువ మార్కులు సాధించాయి. పది కంటే ఇంటర్ లో పాస్ శాతం తక్కువ ఉంది. ఇంటర్ పరీక్షల ల్లో అందరూ 90 శాతం మార్కులు సాధించేలా పని చేద్దాం. మూస పద్ధతి లో చదువు లు వద్దు. విలువలు, వినయం, సంస్కారం, సామాజిక స్పృహ, సమానత్వ భావన నేర్పించేలా బోధించాలి. మంచి మార్కులు వస్తే గర్వం వద్దు. విద్య తో ఎదగాలి వినయంతో మెలగాలి.. అప్పుడే ఉన్నత శిఖరాలు చేరుకోగలరు. ఆదివాసీ గిరిజనులు తమ అస్తిత్వాన్ని పరిరక్షించుకోవాలి. సంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి. విద్యాసంస్థల్లో ఎస్టీల ప్రత్యేక సంస్కృతిని కాపాడాలి. ఆదివాసి గిరిజనులో సాంస్కృతిక మార్పు జరగ కూడదు. గిరిజన విద్యాసంస్థల్లో బోధిస్తున్న ఇతర వర్గాల టీచర్లు తమ సంస్కృతి సాంప్రదాయాలను గిరిజన విద్యార్థుల మీద రుద్ద వద్దు. చదువుతోపాటు ఆదివాసి గిరిజన సాంప్రదాయాలు నేర్పించాలి. బయట విద్యార్థులు తో గురుకుల విద్యార్థులు పోటీ పడాలి. ఆదివాసి గిరిజన విద్యార్థులు తమ ప్రత్యేకతను కాపాడుకోవాలి. మన ప్రత్యేకత ను కోల్పోతే మన అస్తిత్వం కనుమరుగవుతుంది.. అది మన ఉనికికి ప్రమాదం. మన అస్తిత్వం పోతే.. మన అభివృద్ధిని ఎవరూ పట్టించుకోరు. మనం ఎంత ఎత్తుకు ఎదిగిన మన మూలాల మరవద్దు.. అస్తిత్వం కోల్పోవద్దు. ట్రైబల్ అని ఎవరు చెప్పుకోరు సమాజం లో చిన్న చూపు చూస్తారు అనే భయం ఇప్పటి విద్యార్థులు లో ఉంది. భయపడాల్సిన అవసరం లేదు.. మన జాతుల నుంచి ఐఏఎస్ లో ఐపీఎస్ లు ఉన్నారు.. ఎమ్మెల్యేలు మంత్రులు ఉన్నారు. మనం ఎవరికీ తక్కువ కాదు. విద్య లో వస్తున్న మార్పులు విద్యార్థులకు టీచర్లు చెప్పండి. బాషా, సంప్రదాయం లు కూడా చెప్పాలి. ఈ శాఖ కు మంత్రి సీఎం ..నేను ఈ శాఖ కు డాటర్ ని. ఈ సమస్య ఉన్న నాతో చెప్పుకోవచ్చు. 2014 వరకు మన జాతుల మీద, గిరిజన సంస్కృతి మీద పరిశోధన జరిగింది. గత పది సంవత్సరాల్లో మన సంస్కృతిపై అధ్యయనం పరిశోధన తగ్గింది. టిఆర్ఎస్ పాలనలో ఐటీడీఏలు నిర్వీర్యం అయ్యాయి. ఐటీడీలను తిరిగి బలోపేతం చేయాలని సీఎం సూచించారు. హాస్టల్స్ లో ఉన్న వుడు మన తల్లిదండ్రులు, తాతలు ఎం చేశారు అన్నది మరిచి పోవద్దు. ఏ కోర్సులు కు డిమాండ్ ఉన్నాయో వాటిని నేర్పాలి. పది, ఇంటర్ తరువాత స్టూడెంట్స్ గైడెన్స్ దొరకట్లేదు. డైట్ కాస్మొటిక్ ఛార్జిలు పెంచాము. సన్న బియ్యం 50 రూపాయలు ఉన్నాయి ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ధరలు పెంచింది. మా ఇంట్లో నేను ఒక్క తే అమ్మాయి ని. 100 మంది అక్కాచెల్లెళ్లను హాస్టల్ నాకు ఇచ్చింది. ఈ మీటింగ్ లో నాకు చదువు చెప్పిన ఇద్దరు టీచర్లు వచ్చారు వారి ప్రోత్సలంతోనే నేను ఈ స్థాయికి వచ్చాను. నిత్యం విద్యార్థి గా ఉండటంలో ఎంతో సంతృప్తి ఉంటుంది. ఇవుడు 2వ పీహెచ్డీత కోసం ఎంట్రన్స్ రాశాను

కొత్తది నేర్చుకోవాలి.. నేర్చుకున్నది పది మందికి పంచాలి అన్నదే నా ఫిలాసఫీ. మనల్ని మనం గౌరవం వించుకోవాలి.. అందుకే మొదటిసారిగా ప్రతిభా పురస్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాము. పురస్కారాలు అందుకున్న విద్యార్థులు తమ ప్రతిభను మరింత పెంచుకోవాలి. ప్రతిభా పురస్కారాలు అందుకోలేక పోయిన విద్యార్థులు మరింత పట్టుదలతో చదవాలి. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి. ఈ ఏడాది నుంచి ఏడాదికి 2 సార్లు టీచర్స్ కు శిక్షణ ఇస్తాము. పాఠశాలలు ప్రారంభమయ్యే సమయంలో, దసరా సంక్రాంతి మధ్యలో 2 సార్లు ట్రైనింగ్ ఇస్తాం. దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లో ఉంది. విద్యార్థుల భవిష్యత్తు టీచర్ల చేతిలో ఉంది. అంతరాలు అసమానతలు పోవాలంటే అంతా విద్యావేత్తలు కావాలి. ప్రభుత్వ సహకారంతో ఆదివాసి గిరిజన బిడ్డలు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. చదువు నాకు బతుకు నిచ్చింది. చదువు మూలంగానే నన్ను ప్రజలు గౌరవిస్తున్నారు. ఉన్నత స్థానాలకు చేరుకునే గిరిజన విద్యాసంస్థల విద్యార్థులు.. సమాజానికి తిరిగి మీ సేవలందించాలి. పే బ్యాక్ టు సొసైటీ అన్న సిద్ధాంతాన్ని ఆచరణలో చేసి చూపించాలి. గురుకులాలు, గిరిజన విద్యా సంస్థల గౌరవాన్ని నిలబెట్టేలా విద్యార్థులు కష్టపడాలి. టెన్త్ ఇంటర్ ఎంసెట్ జేఈఈ మెయిన్స్ లో చక్కటి ప్రతిభ కనపరిచి స్టేట్ ర్యాంకర్స్ గా పిలిచిన గిరిజన గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులను సన్మానించి స్టేట్ ర్యాంకర్స్ కి సర్టిఫికెట్లు ప్రధానం చేసిన మంత్రి సీతక్క.

## జూన్‌లోనే 3 నెలల రేషన్ ఇవ్వాలి

● పంపిణీ చేయాలని కేంద్రం ఆదేశాలు
● సాధ్యాసాధ్యాలపై రాష్ట్ర సర్కార్ కసరత్తు
● 5.25 లక్షల టన్నుల సన్నబియ్యం అవసరమని అంచనా
● మిల్లింగ్ స్పీడప్ చేయాలని మిల్లర్లకు ఆదేశాలు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మూడు నెలల రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలన్న కేంద్రం ఆదేశాలతో సివిల్సప్లై ఆఫీసర్లు రంగంలోకి దిగారు. వర్షాకాలంలో వరదలు, ఆహార ధాన్యాల నిల్వ, రవాణాలో ఇబ్బందుల నేపథ్యంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని అన్ని రాష్ట్రాల సివిల్ సప్లై ఆఫీసర్లకు కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్సింగ్ లెటర్ రాశారు. మే 31లోగా లబ్ధిదారులకు రేషన్‌అందించాలని, ఇందుకోసం ముందస్తు బియ్యం లిఫ్టింగ్, పంపిణీ ప్రక్రియలో ఎఫ్సీఐ గోడౌన్లలో తగినంత నిల్వలు ఉండేలా చూసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో మే నెల కోటా రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తవుతున్న నేపథ్యంలో జూన్లో మూడు నెలల కోటాను విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసినట్లు సమాచారం. ఈ మేరకు మూడు నెలలకు కావాల్సిన సన్నబియ్యాన్ని సమకూర్చుకునేందుకు సివిల్ సప్లై ఆఫీసర్లు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా స్టేజ్ -1, స్టేజ్2 గోదాముల్లో మే నెల పంపిణీకి పోగా ఇంకా ఎన్ని టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయనే వివరాలు సేకరిస్తున్నారు. వీటి ఆధారంగా జూన్, జులై, ఆగస్ట్ నెలలకు సంబంధించిన రేషన్ కోటాను జూన్లోనే పంపిణీ చేసేలా ప్రణాళిక తయారు చేస్తున్నారు.

ప్రతినెలా 1.75 లక్షల టన్నుల బియ్యం అవసరమైన నేపథ్యంలో మూడు నెలలకు సంబంధించి సుమారు 5.25 లక్షల టన్నుల బియ్యం అవసరమవుతాయని భావిస్తున్నారు. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కారణంగా గోడౌన్ల నుంచి సన్నబియ్యం నిల్వలను సమీకరించనున్నారు. ఈ క్రమంలోనే సన్న వడ్ల మిల్లింగ్ స్పీడప్ చేయాలని మిల్లర్లకు సివిల్ సప్లై ఆఫీసర్లు ఆదేశాలు జారీ చేశారు.

## టీ.కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలికి షోకాజ్ నోటీస్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ మహిళా నేత సునీతారావుకు అధిష్టానం షోకాజ్ నోటీసులు ఇచ్చింది. ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని.. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది. కాగా.. కొద్ది రోజుల క్రితం గాంధీభవన్లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే.

ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని.. పోస్టుల విషయంలో మహిళా నాయకులను పార్టీ పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించారు. మహేష్ గౌడ్ బంధువులకే పదవులు కట్టబెడుతున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సునీతారావు గాంధీభవన్లో ఆందోళనకు దిగారు.

# దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు

● ప్రజాపాలన కాస్తా కమీషన్ల పాలనగా మారింది ● కేసీఆర్‌కు నోటీసులపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కేసీఆర్కు నోటీసులపై కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ బీజేపీలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సమస్యలను గాలికి వదిలి నోటీస్ లు ఇస్తున్నారని రేవంత్ సర్కార్ పై ఫైర్ అయ్యారు. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్కు నోటీసులు ఇచ్చారని అన్నారు. ప్రజాపాలన కాస్త కమీషన్ల పాలనగా మారిందన్నారు. చట్టాల మీద విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులిచ్చినా హామీల అమలుపై ప్రభుత్వాన్ని వదలమని అన్నారు. ఇదంతా కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకమని కేటీఆర్ మండిపడ్డారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు నాటకాలు ఆడుతోంది.. కమిషన్ల తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు.. పాలన కనిపించడం లేదు.. డైరెక్టా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమిషన్ల లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా సాక్ష్యంగా చెబుతున్నారు.. ఈ రాష్ట్రంలో కమిషన్ల పాలన నడుస్తోంది ప్రజల పాలన కాదు.. సీఎం రేవంత్ రెడ్డిని అడుగుతున్నా.. ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు.. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది.. మీ కమిషన్ల అరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు..అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది.. నల్గొండలో సుంకిషాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి, ప్రజల సమస్యలపై కాకుండా పచ్చినాటకంపై దృష్టి కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొడుతున్నారు.. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు.. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది.. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పించన్లు ఏమయ్యాయి?.. మీరు ఎంత నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి.. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే.. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు

## దేశానికి 'రక్ష' గాంధీ కుటుంబం మాత్రమే

● రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి
● కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతదేశానికి రక్షణగా నిలిచింది గాంధీ కుటుంబం మాత్రమేనని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు పర్యవేక్షణలో రాజీవ్ సర్కిల్ (నెక్సస్ మాల్) వద్ద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి వర్యులు సర్వే సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని ఘనంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించే ఘనత రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ అని అన్నారు. ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత అప్పటి భారత ప్రధాని రాజీవ్ గాంధీ ది అని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఎ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కరుణాకర్ నాయుడు, మేకల మైకల్, ఓబీసీ సెల్ తూము సంతోష్, ఏఎంసి మెంబర్ పనింద్ర కుమార్, వి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రంజిత, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ మారుతి, కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, గండం రాజు, అరవింద్ రెడ్డి, రాజేష్ గౌడ్, అప్పారావు, డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, కృష్ణ రాజ్ పుత్, నరసింహ, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, బచ్చు మల్లి, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, బండి సుధా, విజయలక్ష్మి, సరోజ, నియోజకవర్గ నాయకులు, నాయకురాలు భారీ సంఖ్యలో పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

# రాష్ట్రంలో సామాజిక న్యాయం లేదా?

● నామినేటెడ్ పోస్టులు అన్నీ అగ్రవర్ణాలకేనా? ● సమాచార కమిషనర్ నియమకలో ఒక్కటీ బీసీలకు ఇవ్వరా?
● బీసీలపై మీ చిత్తశుద్ధి నామినేటెడ్ భర్తీలో చూపించండి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః రాష్ట్ర సమాచార కమిషనర్ నియామకాల్లో సామాజిక న్యాయం పూర్తిగా కొరబడిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా బీసీలకు ఒక్క అవకాశం కూడా ఇవ్వకుండా, అగ్రకులాలకే సమాచార కమిషనర్ పదవులను కట్టబెట్టిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు. తెలంగాణలో జరిగిన కులగణన లెక్కల ప్రకారం, రాష్ట్ర జనాభాలో 56% బీసీలు ఉన్నప్పటికీ, నామినేటెడ్ పోస్టుల్లో వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం అన్యాయమని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో మొత్తం 10 సమాచార కమిషనర్ పదవుల్లో ఇప్పటివరకు 7 పదవులు భర్తీ చేయగా, ఒక్క బీసీ అభ్యర్థికి కూడా అవకాశం దక్కలేదని అన్నారు. బుధవారం హైదరాబాద్లో జరిగిన మీడియా సమావేశంలో గుజ్జ సత్యం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన ద్వారా బీసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీలు అమలు కావడం లేదని విమర్శించారు. తెలంగాణలో 2 కోట్ల మంది బీసీలు ఉన్నారు, అంటే రాష్ట్ర జనాభాలో 56% వాటా వారిది. అయినప్పటికీ, సమాచార కమిషనర్ పదవుల భర్తీలో బీసీలను పూర్తిగా పక్కనపెట్టడం వారిని అవమానించడమే అని ఆయన అన్నారు. సమాచార కమిషనర్ పదవులకు కావాల్సిన అన్ని అర్హతలు బీసీ అభ్యర్థులకు ఉన్నప్పటికీ, నియామకాల్లో వారిని పట్టించుకోకపోవడం దారుణమని ఆయన ప్రశ్నించారు.

గుజ్జ సత్యం మాట్లాడుతూ, తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని, ఖాళీగా ఉన్న మిగిలిన మూడు సమాచార కమిషనర్ పదవులను బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జనాభా ప్రకారం 56% పదవులు బీసీలకు కేటాయించాలి. లేదా, కనీసం రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన 42% రిజర్వేషన్ను అమలు చేయాలి అని ఆయన ఒత్తిడి చేశారు. గత 10 సంవత్సరాలలో నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు కేవలం 15% మాత్రమే ప్రాతినిధ్యం లభించిందని, ఇది రాష్ట్ర జనాభా నిష్పత్తితో పోలిస్తే చాలా తక్కువని ఆయన గణాంకాలతో సహా వెల్లడించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు న్యాయం చేస్తామని పదేపదే హామీలు ఇస్తున్నప్పటికీ, చీఫ్ సెక్రటరీ, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, సమాచార కమిషనర్లు వంటి నామినేటెడ్ పదవులన్నీ అగ్రకుల సామాజిక వర్గాలకు కట్టబెట్టడం బీసీలలో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల విశ్వాసం చూరగొనాలంటే, కులగణన ఆధారంగా 56% లేదా కనీసం 42% పదవులు బీసీలకు కేటాయించాలి అని గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఈ అన్యాయాన్ని సరిదిద్దకపోతే, బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాయని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సౌత్ ఇండియా ఇంచార్జ్ సూర్యనారాయణ, బీసీ నేతలు జానయ్య ,జెల్ల నరేందర్, భద్ర , తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు

సూర్య
విజయవాడ
గురువారం
22 మే 2025



suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా



ఐకాన్‌స్టార్, అల్లు అర్జున్, పాన్ ఇండియా సూపర్ డైరెక్టర్ అట్లీ కాంబోలో ఓ సన్సేషనల్ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ కాంబో కోసం భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురు చూశారు. ఈ సన్సేషనల్ కాంబినేషన్ సినిమాను స్టార్ డైరెక్టర్ అట్లీ ఫస్ట్ తెలుగు సినిమా ఇది. ఇండియన్ సినిమా పరిశ్రమనలో నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ

## అట్లీ.. బన్నీ.. పట్టాలెక్కిన ప్రాజెక్ట్

స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్, హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీకరించిన ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందరిని సంభ్రమశ్చర్యాలకు గురిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పటివరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్-ఇండియా చిత్రంతో, మూడుముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి: భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ (జవాన్, థెరి, బిగిల్, మెర్సల్ వంటి చిత్రాలతో ప్రఖ్యాతి గాంచినవాడు)బీ పుష్ప చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించి, ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు పురస్కారం పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌బీ మరియు భారతదేశంలోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్. కాగా గత కొన్ని రోజులుగదా ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఫుల్ స్వీంగ్‌లో ఉంది. కాగా ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్‌లో భాగంగా దర్శకుడు అట్లీ బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆయన హైదరాబాద్‌లో ఐకాన్‌స్టార్‌ను కలిసి ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ సంబంధించిన చర్చల్లో పాల్గొనబోతున్నారు. జూన్‌లో చిత్రీకరణ ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

## 'కొత్తలవాడి'తో నిర్మాతగా మారిన రాకింగ్ స్టార్ యష్



రాకింగ్ స్టార్ యష్ గురించి ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. ఆయన అమ్మగారు శ్రీమతి పుష్ప అరుణ్ కుమార్ ఇప్పుడు నిర్మాతగా మారారు. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ఆమె PA ప్రొడక్షన్స్ పేరుతో ఆమె చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. కన్నడ చిత్ర పరిశ్రమలో సుప్రసిద్ధ నటుడు డా. రాజ్‌కుమార్, ఆయన సతీమణి పార్వతమ్మ రాజ్‌కుమార్‌ల స్ఫూర్తితో కొత్త బ్యానర్‌ను స్థాపించి కొత్తవారికి అవకాశం ఇవ్వటానికి పుష్ప అరుణ్‌కుమార్ నిర్మాతగా మారారు. పుష్ప అరుణ్ కుమార్ నిర్మాతగా రూపొందించిన తొలి చిత్రం 'కొత్తలవాడి'. టాలెంటెడ్ యాక్టర్ పృథ్వీ అంబార్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమా ప్రామిసింగ్ ఫిల్మ్ మేకర్ సిరాజ్ రచన, దర్శకత్వంలో రూపొందుతోంది. గత నెలలో ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చి సినిమాపై అందరిలో ఆసక్తిని రేకెత్తించింది. 'కొత్తలవాడి' సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచుతూ మేకర్స్ బుధవారం (మే 21వ తేదీ ) రోజున టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే సినిమా పాత్రల్లోని ఇన్‌టెన్సిటీని తెలియజేసేలా ఓ సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేశారు. మాస్ అండ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆకట్టుకుంటోంది. సినిమాటోగ్రాఫర్ కార్తీక్ అందించిన సూపర్బ్ విజువల్స్, అభినందన్ కశ్యప్ కంపోజ్ చేసిన పవర్‌ఫుల్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నాయి. కథానాయకుడు పృథ్వీ అంబర్ రగ్డ్, ఎనర్జిటిక్ లుక్ ప్రేక్షకులను ఎంతో ప్రభావవంతంగా మెప్పిస్తోంది. 90 సెకన్ల పాటు ఉన్న ఈ టీజర్ సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచింది. రూటెడ్, పవర్‌ఫుల్ కథతో 'కొత్తలవాడి' సినిమాను మన ముందుకు డైరెక్టర్ సిరాజ్ తీసుకురాబోతున్నారనే విషయం అర్థమవుతుంది. కొత్తలవాడి అనేది కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేట్ తాలూకులో ఉన్న ఒక గ్రామం పేరు,. అందుకనే ఇక్కడ చిత్రం ఎక్కువ భాగాన్ని చిత్రీకరించారు. సినిమా కథకు సంబంధించిన స్థానికత, దాని మూలాలకు నిజమైన రీతిలో ఉండేలా బృందం స్థానిక యాసను కూడా సంభాషణల్లో ఉపయోగించారు.

## 'కన్నప్ప' నుంచి స్పెషల్ గ్లింప్స్



మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్‌లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఆయన త్వరలోనే డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్, పాన్-ఇండియన్ క్రేజీ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో ఆడియెన్స్ ముందుకు రానున్నారు. మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. కన్నప్ప మేకర్లు మోహన్ లాల్ బర్త్ డే సందర్భంగా ఒక అద్భుతమైన గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. మోహన్‌లాల్ ఈ చిత్రంతో మళ్లీ ఆడియెన్స్‌పై తన ముద్రను వేసేలా కనిపిస్తున్నారు. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. మోహన్‌లాల్ ఫ్యాన్స్‌ను మెప్పించేలా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. దైవిక శక్తితో ముడిపడి ఉన్న కిరాత అనే పాత్రను మోహన్‌లాల్ పోషించారు. కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకుంటుందనడంలో సందేహం లేదు. ప్రస్తుతం విష్ణు మంచు, కన్నప్ప టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే యూఎస్ టూర్‌ను పూర్తి చేశారు. కన్నప్ప నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

## 'హరి హర వీరమల్లు' నుంచి 'అసుర హననం'



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా కనువిందు చేయనున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, రెండు గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి మూడవ గీతంగా 'అసుర హననం' విడుదలైంది. ఈ పాట ఆవిష్కరణ కార్యక్రమాన్ని చిత్ర బృందం ఘనంగా నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులు, ప్రేక్షకుల కోసం తెలుగు, తమిళ, హిందీ వ్యాఖ్యాతలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం.'అసుర హననం' గీతం రోమాలు నిక్కబొడుచుకునేలా ఉంది. అసురులపై పోరాడుతున్న యోధుడి యొక్క వీరత్వాన్ని చాటిచెప్పేలా సంగీతం, సాహిత్యం ఉన్నాయి. శ్రోతలలో పోరాట స్ఫూర్తిని రగిల్చేలా కీరవాణి సంగీతం శక్తివంతంగా ఉంది. ఆ సంగీతానికి తగ్గట్టుగా గీత రచయిత రాంబాబు గోశాల.. తన పదునైన సాహిత్యంతో కట్టిపడేశారు. "భరతమాత నుదుటి రాత మార్చు ధీమసం" వంటి పంక్తులతో తన కలం బలం చూపించారు. గాయనీగాయకులు ఐరా ఉడుపి, కాల భైరవ, సాయిచరణ్ భాస్కరుని, లోకేశ్వర్ ఈదర, హైమత్ మహమ్మద్ తమ గాత్రంతో గీతాన్ని మరోస్థాయికి తీసుకెళ్ళారు.

## కంటెంట్ ఫీల్‌గుడ్ 'ఒక బృందావనం'

కంటెంట్‌ను నమ్మి రాబోతున్న చిత్రం "ఒక బృందావనం". నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేక శుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ నటీనటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. మైత్రీ మూవీస్ ద్వారా ఈ నెల



23న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక మంగళవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ కథానాయకుడు నారా రోహిత్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, నిర్మాత సాహు గారపాటి, దర్శకుడు వీఎన్ ఆదిత్యలు విశిష్ట అతిథిలుగా విచ్చేశారు. ఈ సందర్భంగా నారా రోహిత్ మాట్లాడుతూ '' ఈ సినిమా కథ నాకు తెలుసు. ఇదొక ఇంట్రెస్టింగ్ అండ్ ఫీల్‌గుడ్ ఫిల్మ్. ఇదొక ఓ అబ్బాయి లైఫ్ జర్నీ. ఆర్టిస్టులు, టెక్నిషియన్స్ ఎంతో ఎఫర్ట్ పెట్టారు. సినిమా మీద పాషన్‌తో యూఎస్‌లో జాబ్ చేస్తూ ఈ సినిమా నిర్మించారు. ఈ సినిమాతో అందరికి మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. సినిమా పట్ల ఎంతో పాషన్‌తో ఉన్న హీరో బాలు. బాలు పర్ఫార్మెన్స్ అందర్ని అలరిస్తుంది. అందరూ ఈ సినిమా తప్పకుండా చూడాలని కోరుకుంటున్నాను. అందరికి ఓ మంచి బ్యూటిఫుల్ సినిమాను చూశామన్న అనుభూతి కలుగుతుంది' అన్నారు. వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ '' ఈ సినిమా నిర్మాతలతో నాకు మంచి జర్నీ ఉంది. ఈ సినిమా నేను చూశాను. ఈసినిమా చూసిన వారందరూ హీరో బాలు ప్రేమలో పడతారు. బాలుకు నటుడిగా మంచి భవిష్యత్ ఉంది. నిర్మాతలు ఎంతో నిజాయితీగా ఓ మంచి అటెంప్ట్ చేశారు. సినిమాను ఎలా తీయాలో నేర్చుకుని వచ్చి నిర్మాతలు ఈ సినిమా తీశారు. ఇది ఫ్యామిలీ డ్రామానేకాదు. ఓ మంచి యూత్‌ఫుల్ సినిమా అందర్ని అలరిస్తుంది" అన్నారు. సాహు గారపాటి మాట్లాడుతూ "ఈ సినిమా అందరి డ్రీమ్స్‌ను నేరవేరుస్తుందనే నమ్మకం ఉంది.హీరో అన్నింట్లో శిక్షణ తీసుకుని చేశారు. అన్ని ఎలిమెంట్స్ ఈ చిత్రంలో ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రం అందరికి శుభారాంభాన్ని ఇస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత మనోజ్ మాట్లాడుతూ '' ఈ కార్యక్రమానికి వచ్చేసిన అందరికి థ్యాంక్స్. సినిమా చేసిన వాళ్లంతా టెక్నిషియన్స్ వర్క్‌ని కూడా అప్రిషియేట్ చేస్తారు. అందరూ సినిమాకు బెస్ట్ ఇచ్చారు. అందరూ ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా మేకింగ్ ప్రాసెస్‌ను ఫీల్ అయ్యాం' అన్నారు మనో నిర్మాత కిషోర్ తాటికొండ మాట్లాడుతూ '' ఈ మూవీ మ్యూజికల్ జర్నీ. బ్యూటిఫుల్ విజువల్స్ ఉంటాయి. డీఓపీ ప్రతిభను అందరూ ప్రశంసిస్తారు. అందరూ తప్పకుండా థియేటర్‌లో చూడాల్సి సినిమా.

## టాలెంట్ ఉన్న వారి కోసం సిద్ధమైన "దిల్ రాజు డ్రీమ్స్"



దిల్ రాజు అనే పేరుకు తెలుగు సినీ పరిశ్రమలోనే కాక, యావత్ భారతీయ సినీ పరిశ్రమలో కూడా పరిచయం అవసరం లేదు. తన మొదటి సినిమా పేరును ఇంటిపేరుగా మార్చుకున్న దిల్ రాజు టాలెంట్‌కు కేరాఫ్ అడ్రస్. టాలెంట్ ఎక్కడ ఉన్నా ఆదరించే వ్యక్తిగా ఎంతోమంది హీరోలను, నటీనటులను, దర్శకులను, టెక్నీషియన్లను తెలుగు సినీ పరిశ్రమకు అందించారు. ఇప్పుడు ఆయన మరో ముందడుగు వేసి, తెలుగు సినీ పరిశ్రమకు మరింత టాలెంట్‌ను పరిచయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కొత్త టాలెంట్‌ను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసేందుకు దిల్‌రాజు తాజాగా "దిల్ రాజు డ్రీమ్స్" అనే ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేశారు. తన కెరీర్ ప్రారంభం నుంచి ఫ్రెష్ కంటెంట్‌ను, టాలెంట్‌ను ప్రోత్సహించే దిల్‌రాజు ఇప్పుడు "దిల్ రాజు డ్రీమ్స్" ప్లాట్‌ఫామ్ ద్వారా యంగ్ టాలెంట్ ను పరిచయం చేసేందుకు సిద్ధమవుతున్నారు. జూన్ నెల నుంచి ఆయన సిద్ధం చేసిన ఆన్ లైన్ ప్లాట్‌ఫామ్ యాక్టివ్ కానుంది. ఈ ప్లాట్‌ఫామ్‌లో భాగం కావాలనుకునే వారు https://dilrajudreams.com లింక్‌పై క్లిక్ చేసి తమ వివరాలను నమోదు చేస్తే, దిల్‌రాజు డ్రీమ్స్ బృందం స్వయంగా వారిని సంప్రదిస్తుంది. జూన్‌లో ఈ పోర్టల్ సిద్ధమైన తర్వాత, "దిల్‌రాజు డ్రీమ్స్" ద్వారా యువ ప్రతిభావంతులు తమ ఆలోచనలను ఈ బృందం దృష్టికి తీసుకెళ్లవచ్చు. తమ టాలెంట్ నిరూపించుకోవాలనుకునేవారు ఎంతోమంది సరైన ప్లాట్ఫామ్ లేక ఇబ్బంది పడుతున్నారు. టాలెంట్ ఉన్నా సినీ పరిశ్రమలో కాంటాక్ట్స్ లేక, ఎవరిని ఎలా అప్రోచ్ అవ్వాలో తెలియక ముందుకు వెళ్లలేకపోతున్నారు. అలాంటి వారందరికీ ఇది ఒక గోల్డెన్ ఛాన్స్. టాలెంట్ ఉన్నవారు దాన్ని ప్రూవ్ చేసుకోవడానికి దిల్‌రాజు స్థాపించిందే ఈ దిల్‌రాజు డ్రీమ్స్.

## మే 22 "వీరరాజు 1991"



రాయల్ స్టార్ ప్రొడక్షన్స్ సమర్పణలో కిరణ్ చెరుకూరి నిర్మాతగా, రుద్ర వీరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం వీరరాజు 1991. రా అండ్ రస్టిక్ గా తెరకెక్కిన ఈ చిత్రం మే 22న గ్రాండ్ రిలీజ్ కాబోతున్న సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుపుకుంది. సహనిర్మాత శివాన్విత రావు మాట్లాడుతూ.. చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ చిత్రం వాళ్ల అమ్మ అయిన నిర్మాత కిరణ్ చెరుకూరికి ఎంతో స్పెషల్ అని చెప్పారు. ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం చాలా సంతోషంగా ఉంద న్నారు. హీరో రుద్రవీరాజ్ మాట్లాడుతూ.. సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికి థాంక్స్ చెప్పారు. ఈ సినిమాను సింగిల్ షెడ్యూల్ లో పూర్తి చేయడానికి ముఖ్య కారణం హరిచరణ్ అన్నారు. చాలా సపోర్ట్ గా నిలబడి పని చేశారు అన్నారు. కృష్ణ కాంత్ ఒక పాట రాశారు, రాంబాబు గోసాల రెండు పాటలు రాశారు. ప్రతీ టెక్నిషన్స్ కు థాంక్స్ చెప్పారు. ముఖ్యంగా నిర్మాత కిరణ్మయ్ చెరుకూరికి ధన్యవాదాలు చెప్పారు. వారు లేకపోతే ఈ సినిమా లేదన్నారు. బెనర్జీ సపోర్ట్ చాలా ఉందన్నారు. అలాగే అజయ్ గోష్ చాలా స్పెషల్ అన్నారు. ఆయనతో కథ చెప్పిన నాటి నుంచి నేటి వరకు చాలా సపోర్ట్ చేశారు.

## 'షష్టి పూర్తి'కు పని చేయడంతో నాకు యాక్టింగ్ స్కూల్‌కు వెళ్లినట్టు అనిపించింది



డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన కాంబినేషన్‌లో రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ నిర్మించిన 'షష్టిపూర్తి' చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ అన్నీ కూడా ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచేశాయి. 'మళ్లీ రావా', 'దేవదాస్', 'పరంపర' ప్రాజెక్టులతో తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న ఆకాంక్ష సింగ్ ఇప్పుడు 'షష్టి పూర్తి' అంటూ రాబోతోన్నారు. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా హీరోయిన్ ఆకాంక్ష సింగ్ మీడియాతో ముచ్చటించారు. ఆమె సినిమా గురించి చెప్పిన విశేషాలివే.. తెలుగులో నేను చాలా గ్యాప్ తరువాత వస్తున్నాను. కరోనా వల్ల నాకు చాలా గ్యాప్ వచ్చింది. హీరో నాని సోదరి దీప్తి గంటా తెరకెక్కించిన 'మీట్ క్యూట్' చిత్రాన్ని ముందుగా థియేటర్లో రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ చివరకు ఓటీటీలో వచ్చింది. ఇక ఇప్పుడు 'షష్టి పూర్తి' సినిమా థియేటర్లోకి రాబోతోంది. ఈ చిత్రం అద్భుతంగా ఉంటుంది. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉంటుంది. ఇళయరాజా సంగీతం అందరినీ మెప్పిస్తుంది.

'షష్టి పూర్తి' సినిమాలో జానకి అనే పాత్రలో కనిపిస్తాను. కథను వినేందుకు హైదరాబాద్‌కు వచ్చాను. కథ విన్న వెంటనే, నా పాత్ర గురించి తెలిసిన వెంటనే ఒప్పుకున్నాను. ఇప్పుడు ఇలాంటి కథలు అవసరం. ఓ గ్రామీణ అమ్మాయి పాత్రను పోషించాను. టెంపుల్ ట్రెజరర్‌గా కనిపిస్తాను. అచ్చమైన తెలుగమ్మాయిగా ఈ చిత్రంలో కనిపిస్తాను.

ఇంత వరకు నేను అచ్చమైన తెలుగమ్మాయిలా కనిపించే పాత్రను పోషించలేదు. లంగావోణిలు కట్టలేదు. రాజమండ్రిలో నెల రోజులకు పైగా షూటింగ్ చేశాను. గోదావరి ప్రాంతాల్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఎండల్లో అక్కడ ఎంతో కష్టపడి షూటింగ్ చేశాం. పడవల్లో ప్రయాణం చేశాం. అవన్నీ నాకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. గోదావరి అందాల్ని మరింత అందంగా చూపించారు.

'బెంచ్ లైఫ్'లో ఇది వరకు నేను రాజేంద్ర ప్రసాద్‌తో నటించాను. మళ్లీ ఈ చిత్రంలో నటించాను. ఆయనతో కలిసి పని చేయడం వల్ల ఎంతో నేర్చుకున్నాను.

## థియేటర్లలో పర్సెంటేజ్ విధానాన్ని అమలు చేయాలి -డా. ప్రతాని రామకృష్ణ గౌడ్

నిర్మాతలు లేనిదే సినిమాలు లేవు. సినిమాలు లేనిదే డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్లు లేరు. అదే విధంగా వీరూ లేకుండా వారు కూడా లేరు. అయితే మారుతున్న కాలంతో పాటుగా థియేటర్స్ లో సినిమాలు రన్ అవ్వడం అనేది



కూడా ఒకింత క్లిష్టతరంగా మారింది. ఇలా అనేక కారణాలతో రీసెంట్ గా తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్స్ మూత పడనున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ చాంబర్ చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. డిస్ట్రిబ్యూటర్స్ మరియు ఎగ్జిబిటర్స్ రెంట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, పర్సెంటేజ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో అంటే 2002 సంవత్సరం వరకు పర్సెంటేజ్ విధానమే అమలులో ఉండేది. కొంతమంది బడా నిర్మాతలు, పర్సెంటేజ్ విధానానికి స్వస్థి పలికి, రెంట్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు.

## ఆపద అని అడిగేలోపే సహాయం చెయ్యి 'వైభవం'



23న రిలీజ్ కానున్న 'వైభవం' చిత్ర ట్రైలర్‌ను ఇటీవలే విడుదల చేశారు. ట్రైలర్‌కి మంచి స్పందన లభిస్తున్నందుకు దర్శకుడు సాత్విక్ హర్షాన్ని వ్యక్తం చేశాడు. 'ఆపదలో ఉన్నపుడు సహాయం చేసేవాళ్లు తక్కువ మంది ఉంటారురా! ఎవరైనా ఆపదలో ఉన్నారనిపిస్తే వాళ్లు నోరు తెరిచి అడిగే లోపు నువ్వే వాళ్లకి సహాయం చెయ్యి' అని ఒక తల్లి తన కొడుకుతో చెప్పడం ఈ ట్రైలర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044